పేజీలు :12
వెల :5/-
# మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 127 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 08-8-2026 పేజీలు 12 వెల 5/-

## కోటీశ్వరులకు రైతుబంధు ఎందుకు?

**లగ్జరీ బైక్‌లు వాడేవారికి రీయింబర్స్‌మెంట్ ఎందుకు?**

**ఉచిత పథకాలతో త్వరలో ప్రమాదకర పరిస్థితులు**

**రాష్ట్ర జనాభాకు మించి తెల్ల రేషన్ కార్డుదారులు**

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు చురకలు**



**హైదరాబాద్, ఆగస్టు 7: మీడియా టుడే**
ఉచిత పథకాలతో త్వరలో రాష్ట్రంలో చాలా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కోటీశ్వరులకు రైతుబంధు, లగ్జరీ బైక్‌లపై తిరిగే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకని జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. స్టాంప్ డ్యూటీపై కంటోన్మెంట్ బోర్డు నుంచి వసూలు చేసిన సర్‌ఛార్జిని తిరిగి చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కంటోన్మెంట్ బోర్డు మెంబర్‌గా వ్యవహరించిన జె.రామకృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇటీవల విచారణ చేపట్టిన హైకోర్టు సర్‌ఛార్జి తిరిగి చెల్లించాలని ప్రభుత్వాన్నిఆదేశించింది. కోర్టు ఆదేశాలు అమలు కాకపోవడంతో పిటిషనర్ జె.రామకృష్ణ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రతివాదిగా ఉన్న ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు పలుమార్లు నోటీసు ఇచ్చినప్పటికీ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో పాటు ప్రత్యక్ష హాజరు నుంచి మినహాయింపు కోరకుండానే గైర్హాజరు కావడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై కొద్ది రోజుల క్రితం బెయిలబుల్ వారంట్ జారీ చేసింది. వారంట్ అమలు చేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. రూ.5 వేల విలువకు వ్యక్తిగత బాండ్ ఇస్తేనే బెయిల్ ఇవ్వాలని పేర్కొంది.

# రాబడి పెరగాలి... వ్యాపారం సాగాలి

## అన్ని శాఖల సమన్వయంతో జీఎస్టీ పెంచాలి

**నిర్మాణ సామగ్రి జీఎస్టీలో లీకేజీలున్నాయి**

**అనుమతుల దశలోనే పన్ను అంచనా వేయండి**

**ఏఐతో పని సులభతరం చేస్తాం: సీఎం రేవంత్**

**ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్‌తో భేటీ**

**సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉన్నతాధికారులు**



**హైదరాబాద్, ఆగస్టు 7: మీడియా టుడే**
పన్ను వసూళ్లలో టెక్నాలజీ వాడుకోవడమంటే వ్యాపారులను వేధించడం కాదని, రాష్ట్ర ఖజానాకు రాబడిని పెంచుకుంటూనే సులభతర వాణిజ్యాన్ని మెరుగుపరచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ ఆధారిత వ్యవస్థల అమలులో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించే విషయమై శుక్రవారం ఆయన ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో ప్రణాళికబద్ధంగా ముందుకు సాగడంపై చర్చించారు. ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి లోతుగా చర్చించారు. జీఎస్టీ అధికారులకు ఏఐ ఆధారిత సమాచారంతో పనిని సులభతరం చేసే వ్యవస్థను తెస్తామని సీఎం చెప్పారు. ఈ క్రమంలో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను మెరుగుపరిచేలా టెక్నాలజీ వినియోగం ఉంటుందని సుబ్రమణియన్ వివరించారు. భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రెరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతులను దరఖాస్తు దశలోనే నిర్మాణ సామగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాల వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. మీ-సేవ, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ వివరాలను కూడా సమీకృతం చేస్తే పరిపాలనతో ఉపయోగపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# సంకల్పాలున్నాయి.. సాధ్యం చేసి చూపిస్తా

**సీఎం చంద్రబాబు**

**ఏటా 25 వేలు.. ఇప్పటికే ఉచిత విద్యుత్, పింఛన్**

**ఇంకా చేయాలని ఉందిగానీ, ఖజానా ఖాళీ**

**చేనేత నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాం**

**కారిడార్,ఎయిర్‌పోర్ట్ వస్తే చీరాలకు మహర్దశే**

**అడ్డంకులెన్ని వచ్చినా రాష్ట్ర హితంపై రాజీ లేదు**

**'నేతన్న సేవలో' పథకానికి సీఎం శ్రీకారం**

**71,536 కుటుంబాల ఖాతాల్లో 179 కోట్లు జమ**



**బాపట్ల, ఆగస్టు 7 మీడియా టుడే**
ఆర్థిక కష్టాలున్నా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రం హితం కోరే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రెండేళ్లలో రూ. 1,50,000 కోట్ల సంక్షేమం అందించామన్నారు. ఇంకా చేయాలని ఉందిగానీ ఖజానా ఖాళీగా ఉందని వ్యాఖ్యానించారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గ పరిధిలోని కొత్తపేటలో శుక్రవారం జరిగిన 12వ జాతీయ చేనేత దినోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. నేతన్నల సేవలో... పథకానికి ఆ వేదికపై నుంచి శ్రీకారం చుట్టారు. రూ.25 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 71,536 నేతన్నల కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం విడుదల చేశారు. అనంతరం ప్రజా వేదిక సభలో మాట్లాడారు. 1.27 లక్షల కుటుంబాలు చేనేతపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. "చీరాల పేరు వింటేనే నేతన్నల నైపుణ్యం గుర్తుకు వస్తుంది. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడ న, శ్రీకాళహస్తి ఉత్పత్తులు విశిష్ఠ గుర్తిం పు పొందాయి" అని సీఎం అన్నారు. చేనేత కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ కూడా ఇస్తున్నామన్నారు. దీని ద్వారా 62,541 చేనేత కుటుంబాలకు, 10,032 పవర్‌లూమ్ కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. 85 వేల మంది చేనేతల కు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తున్నాం. స్మాల్ క్లస్టర్ డెవల్‌పమెంట్ ప్రో గ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనే త క్లస్టర్లకు ఆమోదం తెలిపాం.." అని చంద్రబాబు తెలిపారు. ఆయన ఏమన్నారంటే.. "టీడీపీకి బీసీలే అండ. ఈ వర్గాల సంక్షే మం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారి కి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తెస్తు న్నాం. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.20 వే లు చొప్పున రెండేళ్లలో రూ.505 కోట్లు ఇ చ్చాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించాం. రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పటికే రాష్ట్రానికి వచ్చాయి.

# ఆందోళన వద్దు.. నేను మీతోనే!

**ఎన్‌డీయే ఎంపీలకు మోదీ హామీ.. 37 మందితో అల్పాహార భేటీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 7: మీడియా టుడే**
పార్లమెంటు.. ప్రజాస్వామ్య అత్యున్నత దేవాలయమని ప్రధాని మోదీ అన్నారు. అయితే దాని కార్యకలాపాలను తరచూ అడ్డుకోవడం బాధాకరమని చెప్పారు. గందరగోళం కారణంగా కొత్త సభ్యులకు సభలో మాట్లాడే అవకాశం లభించడం లేదన్నారు. ఇది వారికి జరుగుతున్న అన్యాయమని.. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరగాలని వ్యాఖ్యానిం చారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పనిలేదని.. కొత్త సభ్యులకు తన మద్దతు ఉంటుందని తెలిపారు. శుక్రవారం తన అధికార నివాసంలో ఆయన 37 మంది ఎన్‌డీయే ఎంపీలతో అల్పాహార విందు సమావేశంలో పాల్గొన్నారు. వీరిలో 20 మంది ఎన్‌సీపీఐ ఎంపీలు (టీఎంసీ రెబెల్స్), శివసేన(శిండే)లో చేరిన ఆరుగురు శివసేన-యూబీటీ ఎంపీలతో పాటు అన్నాడీఎంకే, ఆర్‌పీఐ (అథావలే), రాష్ట్రీయ లోక్‌మోర్చా, యూపీపీఎల్ సభ్యులు కూడా ఉన్నారు. 'మీమీ రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుబడండి. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుంది. ఎన్‌డీఏ ఓ కుటుంబం. మనమంతా భాగస్వామ్య పార్టీలం. ప్రతి ఒక్కరికీ గౌరవం, అవకాశం దక్కుతాయి.

# వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే..

**ఒంటరిగానే పోటీ చేస్తాం: బీజేపీ చీఫ్ రాంచందర్ రావు..**



**ఢిల్లీ:మీడియా టుడే**
తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# రఫేల్ తయారీ భారత్‌లోనే..

**114 రఫేల్స్‌లో 94 జెట్లు స్థానికంగా ఉత్పత్తి**

**సంసిద్ధత వ్యక్తం చేస్తూ ఫ్రాన్స్ ప్రతిపాదన**

**దేశీయ రక్షణ తయారీ రంగానికి ఊతం**



**న్యూఢిల్లీ, ఆగస్టు 7: మీడియా టుడే**
దేశీయ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. భారత వాయుసేన కోసం తలపెట్టిన రూ.3.25 లక్షల కోట్ల మెగా రఫేల్ డీల్‌లో భాగంగా అందించాల్సిన 114 యుద్ధ విమానాల్లో 94 జెట్లను భారత్‌లో తయారు చేసేందుకు ఫ్రాన్స్ సంసిద్ధత వ్యక్తం చేస్తూ అధికారిక ప్రతిపాదన సమర్పించింది. ఇది కార్యరూపం దాలిస్తే ఫ్రాన్స్ వెలుపల రఫేల్ యుద్ధ విమానాలు తయారవడం ఇదే తొలిసారి కానుంది. భారత్ ఈ ఏడాది మే నెలలో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన లెటర్ ఆఫ్ రిక్వెస్ట్ (ఎల్‌వోఆర్)ను ఫ్రాన్స్‌కు పంపింది. దానికి ప్రతిస్పందనగా ఆ దేశం తాజాగా ఈ పూర్తిస్థాయి ప్రతిపాదనను భారత్‌కు సమర్పించింది. దీనిలో భారత్‌లో తయారీ, సాంకేతికత బదిలీ, స్వదేశీ ఆయుధాల అనుసంధానానికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. ప్రస్తుతం రక్షణ మంత్రిత్వ శాఖ, వాయుసేనకు చెందిన అక్విజిషన్ విభాగం ఈ ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నాయని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. కాగా, ఫ్రాన్స్ ప్రతిపాదనల్లో ముఖ్యమైనది తాను అందించాల్సిన 114 రఫేల్ యుద్ధ విమానాల్లో 94 జెట్లను భారత్‌లోనే స్థానిక సంస్థల భాగస్వామ్యంతో తయారు చేయడం. ఈ కార్యక్రమంలో దసో ఏవియేషన్‌తోపాటు ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థలైన ఎంబీడీఏ, సాఫ్రాన్, థేల్స్ కూడా భాగస్వామ్యం కానున్నాయి. ఈ ప్రాజెక్టు భారత ఏరోస్పేస్ రంగానికి గొప్ప ఊపునిస్తుందని.. టాటా, ఎల్ అండ్ టీ వంటి భారతీయ కంపెనీలు, ఇతర దేశీయ రక్షణ రంగ సంస్థలకు అపారమైన అవకాశాలు కల్పిస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కింద పరిశ్రమల భాగస్వామ్యంతో సుమారు రూ.1.6 లక్షల కోట్ల వ్యాపారం జరగవచ్చని అంచనా. మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసే రఫేల్ ప్లాట్‌ఫామ్‌లో స్వదేశీ ఆయుధ వ్యవస్థలను.. ముఖ్యంగా అస్త్ర మిస్సైల్ రకాలను అనుంధానించే నిబంధనలపై ఫ్రాన్స్ చేసిన ప్రతిపాదనను భారత్ నిశితంగా పరిశీలిస్తోంది.

**వాయుసేనకు రఫేల్ చాలా కీలకం..**
భారత్ ఇప్పటికే పాతబడిన మిగ్ యుద్ధ విమానాలను దశల వారీగా ఉపసంహరించుకుంటోంది. అలాగే తేలికపాటి యుద్ధ విమానాలైన ఎల్‌సీఏ ఎంకే1ఏ, త్వరలో అందుబాటులోకి రానున్న ఎల్‌సీఏ ఎంకే2 వంటి స్వదేశీ విమానాలను సమకూర్చుకోవడంలో జాప్యం కారణంగా స్క్వాడ్రన్ బలం తగ్గుతోంది. ఈ లోటును అత్యాధునిక రఫేల్స్‌తో భర్తీ చేయాలనేది భారత్ లక్ష్యం. ఈ క్రమంలో 2024లో చేసిన 114 రఫేల్ జెట్ల కొనుగోలు ప్రతిపాదనకు రక్షణ సేకరణ మండలి... 5నెలల క్రితం ఆమోదం తెలిపింది. భారత వాయుసేన, నౌకాదళం కోసం ఇప్పటికే 62 రఫేల్ యుద్ధ విమానాలకు ఆర్డర్లు ఇచ్చారు. ప్రతిపాదిత 114 రఫేల్స్ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. భారత్ వద్ద ఉండే రఫేల్స్ సంఖ్య 176కి పెరుగుతుంది. అలాగే భారత నౌకాదళం కూడా తన విమాన వాహక యుద్ధ నౌకల కోసం 31 రఫేల్-ఎం రకం యుద్ధ విమానాలు కావాలని కోరింది.

# సైబర్ నేరాల నిర్మూలనలో భారతదేశంలో తెలంగాణ అగ్రస్థానం

## పీఎంఓ ప్రగతి సమీక్షలో నెం. 1 స్థానం


4. Samanvaya Portal

The Samanvaya Portal is a secure centralized platform for coordination among Law Enforcement Agencies (LEAs) across India. It facilitates the sharing of cybercrime intelligence, accused profiles, crime links, investigation requests, and analytical reports between States and Union Territories. The portal strengthens interstate cybercrime investigations by enabling real-time information sharing and collaborative investigations. It also assists in identifying repeat offenders and linking cases across jurisdictions. By providing a unified investigation platform, it enhances the efficiency and effectiveness of cybercrime investigation and enforcement nationwide.

| Telangana | Total Request IDs | Total URLs | Removed or Disabled Access URLs | Removal % |
|---|---|---|---|---|
| As on 02.08.2026 | 1529 | 22447 | 20070 | 89.41% |

| Total CIAR Request Received From other states | | | | |
|---|---|---|---|---|
| State status | Total Received | Completed | Pending | % Completed |
| As on 02.08.2026 | 6721 | 6518 | 203 | 96.68% |

| Samanvaya Portal Usage Accused Profiling | | | |
|---|---|---|---|
| State Status | Case Uploaded | Arrested Persons Profiles Uploaded | Inter-State Linkages |
| As on 02.08.2026 | 3524 | 5493 | 14964 |

TGCSB also appealed to citizens to actively utilise the citizen-centric digital platforms developed by the Ministry of Home Affairs, including the National Cyber Crime Reporting Portal, Grievance Redressal Mechanism (GRM) and Money Restoration Module (MRM), to ensure timely reporting, grievance resolution and recovery of cyber fraud losses. The citizens may also seek telephonic support through dedicated helpline number 8712665600 on Grievance Redressal Mechanism (GRM) and Money Restoration Module (MRM).

Shikha Goel, IPS
Prl. Secretary to Home
Director, TGCSB

Attended the video conference by PMO, glad to share Telangana Rank overall no. 1 in the country

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 07:** ఆగస్టు 6, 2026న ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) నిర్వహించిన దేశవ్యాప్త ప్రగతి సమీక్షా సమావేశంలో సైబర్ నేరాల నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా నిలిచింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి) కింద, సైబర్ నేరాల నివారణ, దర్యాప్తు, డిజిటల్ పాలన, ప్రజల్లో అవగాహన, సామర్థ్య పెంపు వంటి తొమ్మిది కీలక అంశాలలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును ఈ సమీక్ష అంచనా వేసింది.కీలక సైబర్ క్రైమ్ కార్యక్రమాలలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. కింది అంశాలలో రాష్ట్రం కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా దానికి అగ్ర ర్యాంకు లభించింది:(1): రాష్ట్ర సైబర్ క్రైమ్ సమన్వయ కేంద్రం (ఎస్4సి) ఏర్పాటు.(2): ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు.(3): ఫిర్యాదుల పరిష్కార మాడ్యూల్, జిఆర్ఎమ్ (+=వీ) సమర్థవంతమైన పనితీరు.(4): సైబర్ మోస బాధితులకు డబ్బు వాపసు అందించడానికి మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ ఎమ్ఆర్ఎమ్ (వీ=వీ)ను సమర్థవంతంగా ఉపయోగించడం.(5): చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ కంటెంట్‌ను తొలగించడానికి సహ్యోగ్ పోర్టల్ వాడకం.(6): సమన్వయ పోర్టల్‌ను విస్తృతంగా వినియోగించడం.(7): సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌లుగుర్తించడంమరియుపర్యవేక్షించడంస్ట్రైయిన్ మరియు సైబర్ కమాండ్ ద్వారా చట్ట అమలు. అధికారుల సామర్థ్య నిర్మాణం(8): ప్రజలలో అవగాహన కోసం సమాచార, విద్యా మరియు ప్రసార (ఐఈసీ ) కార్యక్రమాలు.తెలంగాణ నాయకత్వాన్ని పీఎంఓ అభినందించిందిసమీక్ష సందర్భంగా, రాష్ట్ర సైబర్ క్రైమ్ సమన్వయ కేంద్రం (ఎస్4సి )ను ఏర్పాటు చేసిన దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలిచినందుకు తెలంగాణ ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ఈ-జీరో ఎఫ్ఐఆర్‌ను విజయవంతంగా అమలు చేసినందుకు, మరియు సమన్వయ పోర్టల్, సహయోగ్ పోర్టల్, జీఆర్ఎం, ఎంఆర్ఎం వంటి ప్రధాన ఐ4సీ (ఐ4సి) ప్లాట్‌ఫారమ్‌లను సమర్థవంతంగా వినియోగించుకున్నందుకు.ఈ గుర్తింపు, సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో తెలంగాణ అనుసరిస్తున్న సాంకేతికత ఆధారిత పోలీసింగ్ నమూనాని, పటిష్టమైన సంస్థాగత వ్యవస్థను, పౌర కేంద్రీకృత విధానాన్ని ప్రతిబింబిస్తుంది.పౌర కేంద్రీకృత సైబర్ భద్రతా చర్యలు.ప్రజా సేవలను మరింత బలోపేతం చేసేందుకు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం (జీఆర్ఎం) మరియు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)లకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో పౌరులకు సహాయపడటానికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) 8712665600 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రవేశపెట్టింది. అవగాహనను, అందుబాటును మెరుగుపరచడానికి, జీఆర్ఎం మరియు ఎంఆర్ఎం సేవలను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలో పౌరులకు మార్గనిర్దేశం చేస్తూ, టీజీసీఎస్బీ తన అధికారిక సోషల్ మీడియా వేదికలపై వివరణాత్మక సూచనల వీడియోలను కూడా విడుదల చేసింది.తెలంగాణ జాతీయ స్థాయిలో నెం. 1 ర్యాంకు సాధించడం, సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో, సైబర్ మోసాల నుండి పౌరులను రక్షించడంలో మరియు సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పడంలో రాష్ట్రానికి ఉన్న అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది.

# పిల్లలు పాఠశాలకు వెళ్లి చదువు కోవాలా

**లేక వారి ప్రాథమిక హక్కుల కోసం రోడ్డెక్కి ధర్నాలు చేయాలా**

**అనూరాధ రావు - అధ్యక్షురాలు బాలల హక్కుల సంఘం**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 07:** ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్య, భద్రత, మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వ బాధ్యత.కానీ ఎక్కడ చూసినా పిల్లలు సమస్యలతో సతమతమవుతున్నారు అని అనూరాధ రావు (అధ్యక్షురాలు బాలల హక్కుల సంఘం) అన్నారు. తాగునీరు లేక, క్లాస్ రూం పై పెచ్చులు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితుల్లో కొన్ని పాఠశాలలు, శు భ్రమైన నీటి వసతి గల టాయ్ లెట్స్ లేని పాఠశాలలు,కొన్ని పాఠశాలల్లో అసలు టాయ్ లెట్స్ లేవు అని అన్నారు.మన తెలంగాణా రాష్ట్రంలో టాయ్ లెట్స్ లేని పాఠశాలలు 1161, టాయ్ లెట్స్ ఉన్నా పని చేయనివి 2272 దాంతో అమ్మాయిల డ్రాపౌవుట్స్.ఇక గురుకుల పాఠశాలల్లో పిల్లలు తరుచూ ఫుడ్ పాయిజనింగ్తో హాస్పిటల్లో జాయిన్ అవుతున్నారు.విద్యా సంవత్సరాలు మారుతున్నాయి కానీ పిల్లల పరిస్థితి మారడం లేదు.విసుగేత్తిన రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు రోడ్డెక్కి ధర్నాలు చేశారు, మాకు కనీస వసతులు కల్పించాలి అని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు, ఎలాంటి చర్యలు తీసుకోలేదు, దాంతో రోడ్డెక్కారు. వెంటనే అధికారులు స్పందించి పనులు చేస్తాం అని హామీ ఇచ్చారు.మన తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి,2025 లో గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనలు ఉన్నాయి.2025 ఫుడ్ పాయిజనింగ్తో హాస్పిటల్లో అడ్మిట్ అయిన సంఘటనలు 886....48 విద్యార్థులు చనిపోయారు.కారణం ఆహార నాణ్యత లేకపోవడం, అపరిశుభ్రమైన వంట గది/ స్థలం, ఆహార నిల్వ ప్రదేశం అపరిశుభ్రంగా ఉండటం, ఈగలు దోమల వాలిన ఆహారం ఇవ్వడం వల్ల పిల్లలు డయోరియా బారిన పడడం.సరియైన నిఘా లేకపోవడం వల్ల సంఘటనలు పునరావృతం అవుతున్నాయి.విద్యా సంవత్సరం ప్రారంభం అయి నెల రోజులు అవుతుంది కానీ రోజు పిల్లల ఫుడ్ పాయిజనింగ్ తో హాస్పిటల్లో అడ్మిట్ అయితున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ గురుకుల పాఠశాల విద్యార్థులు కడుపు నోప్పి, వాంతులతో అచ్చంపేట ఆసుపత్రిలో చికిత్స పొందారు జులై 9న.కామారెడ్డి, బెల్లంపల్లి, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్యార్థులు హాస్పిటల్లో చికిత్స పొందారు. ఈ వార్తలు రోజు మనం వార్తా పత్రికలలో చూస్తున్నాం, అధికారులకు సమాచారం ఉన్నా ఏం చర్యలు తీసుకోవడం లేదు.పిల్లలు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు అని అంటే, వారి పరిస్థితిని అర్థం చేసుకోలేని విద్యావ్యవస్థ, ప్రభుత్వం. మనకు మన ముఖ్యమంత్రి గారే మన విద్యాశాఖ మంత్రి. ఎన్నో హామీలు వేదికల పై ఇస్తున్నారు, నాకు వారు ఓటు బ్యాంకు కాదు, అందరికి విద్య అందేలా చూడడం నా బాధ్యత అని చెపుతున్నారు.కానీ పిల్లల సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయి.ముఖ్యంగా గురుకులాల్లో చదువుకునేది పేద వెనుక బడిన కుటుంబాల పిల్లలు.వారికి నాణ్యమైన విద్య, మంచి భోజనం,వసతి సౌకర్యాలు ఉండేలా ఈ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. కానీ సమస్యలు అనేకం.వారు ధర్నాలు చేసినా, హాస్పిటల్ పాలు అయిన పట్టించుకునే అధికారులు ఎక్కడ? పిల్లల ప్రాథమిక హక్కులకు భంగం కలిగింది. మంచి పోషకాహారంతో భోజనం నాణ్యమైన విద్యను పొందడం వారి హక్కు.ఈ పరిస్థితులకు కారణం అయిన అధికారుల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి, వారికి కనీస సౌకర్యాలు వసతులు ఉండేలా చూసుకోవాలి, అంటే మంచి నీరు,పోషకాహరం, శుభ్రమైన నీటి వసతి గల టాయ్ లెట్స్, నాణ్యమైన విద్య అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత.అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు ఆకస్మిక తనిఖీలు ఆయా జిల్లాల కలెక్టర్లు నిర్వహించాలి, అక్కడ విద్యార్థులతో వారి సమస్యలు చర్చించి, పరిష్కారించాలని బాలల హక్కుల సంఘం డిమాండ్.

# రైతు పంటను కాపాడాల్సిన వ్యవస్థే

# కబ్జాదారులకు అండగా నిలిస్తే రైతు ఎక్కడికి వెళ్లాలి

**"రైతు పొలాన్ని దున్నింది ట్రాక్టర్ కాదు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దున్నేసిన అన్యాయం!"**

**"ఖాకీ న్యాయానికి ప్రతీకగా నిలవాలి... కబ్జా రాజకీయాలకు కాపలాదారుగా కాదు!"**









**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 07:**

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో చట్టాన్ని అమలు చేయాల్సిన అధికార వ్యవస్థపై ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతు చెమటోడ్చి సాగు చేసిన పత్తి పంటను రాత్రివేళ దున్నివేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న పౌరసమాజం.చిన్న చిన్న వివాదాలను అడ్డం పెట్టుకుని అక్రమ పట్టాలు పొందిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, వారికే అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ పట్టాల వ్యవహారంపై ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత వ్యక్తి అయిన కప్పల శ్రీనివాస్ పై కేసు నమోదు చేయకుండా వ్యవహరించడమే కాకుండా, అధికార యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తోందనే సందేహాలు ప్రజల్లో బలపడుతున్నాయి.ఈ వ్యవహారంలో శాలిగౌరారం ఎస్సై సైదులు పాత్రపై కూడా తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. రైతు కుటుంబానికి అన్యాయం జరిగిందనే ఆరోపణలతో పాటు, అధికార దుర్వినియోగం జరిగిందా? అక్రమ పట్టాలు పొందిన వ్యక్తులతో కుమ్మక్కు జరిగిందా? అనే అంశాలపై స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది. అలాగే రైతు కుటుంబాన్ని బెదిరించే కుట్ర జరిగిందనే ఆరోపణలు కూడా వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో వాటిపైనా సమగ్ర దర్యాప్తు జరగాలి. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికార బలంతో కబ్జాదారులకు రక్షణగా మారితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. చట్టం ధనవంతులకు ఒకలా, పేద రైతులకు మరోలా ఉండకూడదు. ఖాకీ యూనిఫాం న్యాయానికి ప్రతీక కావాలి తప్ప, భూ కబ్జాదారులకు కవచంగా మారకూడదు.ఈ ఘటనపై జిల్లా ఎస్పీ, ఉన్నత పోలీసు అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని స్వతంత్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాలి. రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయడంతో పాటు, తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు నిలబెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మోత్కూర్ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు7:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున స్థానిక చేనేత పారిశ్రామిక సహకార సంఘం మోత్కూర్ నందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు వంగరి రాములు ఉపాధ్యక్షురాలు మంచ పద్మ కార్యదర్శి మహేశ్వరం మధుసూదన్ కోశాధికారి పోచం కన్నయ్య డైరెక్టర్లు ఏలూరి మత్స్యగిరి రాజారాం జోగు మచ్చేందర్ జల్ది రవీందర్ ఎలగందుల సుజాత సంఘ మేనేజర్ వేముల నరసయ్య దోర్నాగోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ ద్వారా మాత్రమే ఎరువులు బుకింగ్ నిర్వహించబడును

**ఏవో సాయి శివ సాగువిస్తీర్ణం ఆధారంగా ఆయా**

**పంటలకు శాస్త్రీయంగా సిఫార్సు చేయబడును**



**మీడియా టుడే ఎర్రుపాలెం:** భారత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పర్మి వర్క్ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ ఎఫ్ ఎస్ )మొబైల్ ద్వారా మాత్రమే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రితంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ నిర్వహించబడుచున్నదని ఈ యాప్ ద్వారా యూరియా బుకింగ్ మాత్రమే చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఈ యాప్ 6 - 8- 2026 వరకు మాత్రమే చెల్లుబాటులో ఉందన్నారు. ఇకనుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్ మీ వర్క్ ఫర్టిలైజర్ సేల్ మొబైల్ యాప్ ద్వారా మాత్రమే ఎర్రుపాలెం మండలంలోని ఎరువులు బుకింగ్ చేసుకునేందుకు అవకాశం కల్పించబడుతుందన్నారు.ఈ కొత్త యాప్ లో రైతులు ఫార్మర్ రిజిస్టర్ నంబర్ లేదా,ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యే సౌకర్యం కల్పించబడుతుందని, రైతు నమోదు చేసిన పంట మరియు సాగు విస్తరణ ఆధారంగా ఆయా పంటలకు శాస్త్రీయంగా సిఫార్సు చేయబడినని రికమండేటెడ్ డోస్ ఆఫ్ ఫెర్టిలైజర్ యాప్ లో చూపబడుతుందన్నారు. దానికి అనుగుణంగా రైతులు యూరియా తోపాటు అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకునే సదవకాశం ఉంటుందన్నారు. తద్వారా సముతల్య ఎరువులు వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతులు అవసరానికి మించి ఎరువులు వినియోగించకుండా ఈ విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఏవో తెలియజేశారు

# ఆయిల్‌పామ్ పంట ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం లభిస్తుంది

**ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 7** గోపాల్‌పేట మండలంలోని తాడిపర్తి గ్రామానికి చెందిన రైతు భాను పొలంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై మొక్క నాటిన కలెక్టర్ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆయిల్‌పామ్ వంటి అధిక ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం గోపాల్‌పేట మండలంలోని తాడిపర్తి గ్రామానికి చెందిన రైతు భాను జిల్లా ఉద్యాన శాఖ సహకారంతో తన పొలంలో ఆయిల్‌పామ్ మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రైతు పొలంలో ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ ఆయిల్ పామ్ మొక్కను నాటి నీరు పోసి, రైతు భానుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రైతుతో మాట్లాడి ఎంత విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగు చేపడుతున్నారని, నీటి వసతి ఎలా ఉందని, సాగుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. మొత్తం నాలుగు ఎకరాల్లో ఆయిల్ పామ్ చేపడుతున్నట్లు, బోర్ నీటి ద్వారా సాగు చేయనున్నట్లు రైతు బదులిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం అవసరమని తెలిపారు. ఆయిల్‌పామ్ రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే వాణిజ్య పంట అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్‌పామ్ సాగును మరింత ప్రోత్సహించాలని ఆదేశించారు.

అలాగే ఆయిల్‌పామ్ సాగు చేపట్టిన రైతు భానును అభినందించిన కలెక్టర్, తన అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ ఆయిల్‌పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, బీవీజీ రామ్‌జీ పథకం కింద వ్యవసాయ రహదారి నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని సంబంధిత ఎంపీడీవోను ఆదేశించారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డీ వై ఎస్ ఓ సుధీర్ రెడ్డి, డీ హెచ్ ఎస్ ఓ విజయ్ భాస్కర్, తహసీల్దార్, ఎంపీడీఓ, సర్పంచ్ లోకా రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# 11వ వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**ప్రమాదకరంగా మారిన ఐరన్ స్తంభం**

**డ్రైనేజీ, చెత్త సమస్యలతో ప్రజల ఇబ్బందులు**





**ఏటూరునాగారం, ఆగస్టు 7 (మీడియా టుడే):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం గ్రామంలోని 11వ వార్డులో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ప్రజలు గ్రామపంచాయతీ అధికారులను కోరుతున్నారు.11వ వార్డులో ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభం పూర్తిగా తుప్పుపట్టి క్షీణించిన స్థితిలో ఉందని, ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే మార్గం గుండా ప్రతిరోజూ సి.ఎస్.ఐ. పాఠశాల వ్యాన్ రాకపోకలు సాగుతుండటంతో పాటు చిన్నారులు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నారని తెలిపారు. బలమైన గాలులు వీచిన సమయంలో స్తంభం కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అలాగే గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ ఈ గల్లీలోకి రాకపోవడంతో ప్రజలు వేసిన చెత్త అక్కడికక్కడే పేరుకుపోతోందని వాపోతున్నారు. దీంతో పందులు సంచరిస్తుండటంతో పాటు దుర్వాసన, దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే ఆ ప్రాంతంలో చెత్త సేకరణ కోసం ఒక డస్ట్‌బిన్ లేదా చెత్త డ్రమ్ము ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.11వ వార్డులో సరైన కాలువలు లేకపోవడంతో డ్రైనేజీ నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. ఇటీవల వేసిన సీసీ రోడ్డుకు షోల్డర్లు వేయకపోవడంతో రహదారి పక్కలు ఎత్తు తేడాగా మారాయని, పిల్లలను బైక్‌లపై పాఠశాలకు తీసుకెళ్లే తల్లిదండ్రులు తరచూ జారి పడుతున్నారని తెలిపారు. రోడ్డుకు షోల్డర్లు వేసి, లెవెలింగ్ పనులు చేపట్టాలని 11వ వార్డు ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ప్లాస్టిక్ సామాన్లు అమ్ముతూ చోరీలు

## ఇద్దరిలో ఒకరు అరెస్ట్:సీఐ టంగుటూరి శ్రీనులి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 07)**
గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిచేడు గ్రామంలో జరిగిన రెండు గృహ చోరీ కేసులను పోలీసులు ఛేదించారు.మహారాష్ట్ర రాష్ట్రం ధారాశివ్ (ఉస్మానాబాద్) జిల్లాకు చెందిన రితిక్ షిండేను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు గోయం పరారీలో ఉన్నాడు.ప్లాస్టిక్ సామాన్లు విక్రయించే పేరుతో గద్వాల పరిసర గ్రామాల్లో తిరుగుతూ ఇళ్లను రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. బాధితులు కెంపు ఎల్ల బుజ్జమ్మ, ప్రేమల హైరోజమ్మల నుంచి చోరీ చేసిన రూ.2.45 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, పాకెట్ కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన అనంతరం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి, సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నారు.అనంతరం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ వివరాలను గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్, రూరల్ ఎస్సై శ్రీకాంత్ పత్రికా సమావేశంలో వెల్లడించారు.విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సిఐ

# ధర్మారంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాల ముగింపు



**జగిత్యాల రూరల్ మీడియా టుడే- ఆగస్టు 7**
జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామ పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరమల సుమలత మల్లేష్ మాట్లాడుతూ,తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని,పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లిపాలు పట్టాలని సూచించారు."తల్లిపాలే శిశువుకు మొదటి టీకా--ఆరోగ్యకరమైన జీవితానికి ఉత్తమ ఆరంభం" అని ఆయన పేర్కొన్నారు.అనంతరం అంగన్వాడీ పర్యవేక్షకులు పవిత్ర మాట్లాడుతూ, ముర్రుపాలలో ఉండే పోషకాల ప్రాధాన్యతను వివరించారు.అధిక మోతాదులో ఉండే ప్రోటీన్లు శిశువు ఎదుగుదలకు సహాయపడతాయని, ఇమ్యునోగ్లోబులిన్లు,తెల్ల రక్తకణాలు ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు.అలాగే ఇందులోని విటమిన్ ఏ,విటమిన్ ఇ,జింక్,వృద్ధి కారకాలు కంటిచూపుకు,శరీర కణాల రక్షణకు,జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో తోడ్పడతాయని వివరించారు.ఈ ముగింపు కార్యక్రమంలో ఉప సర్పంచ్,దీకొండ ప్రేమ్ నాథ్,సూపర్వైజర్ పవిత్ర, కార్యదర్శి తిరుపతి,కోరేపూ రాజ్ కుమార్, అంగన్వాడి టీచర్స్ సరిత,సంగీత,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

# గద్వాల డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 07)**
గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె చంద్రమోహన్ అధ్యక్షతన, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో "ఆషాడ బోనాల పండుగను" ఘనంగా నిర్వహించరూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ జానపద సంస్కృతిలో బోనాలకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు.కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ జానపద గీతాలు, బోనాల పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డప్పుల నాదంతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ సంప్రదాయాలు, జానపద కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధ్యాపకులు పేర్కొన్నారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు జానపద కళల పట్ల అవగాహన కల్పించామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు వి సురేందర్ రెడ్డి ూూాజ కోఆర్డినేటర్ ఏ రాధిక ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ వెంకటేశ్వరమ్మ ూాఖజ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తెమ్మ జిటి పద్మ రమాదేవి, వీన నాగభూషణం కళాశాల సూపరింటెండెంట్ జి రమేష్ విశ్వనాథ్ రెడ్డి అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోడల్ స్కూల్లో అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం..



**జగిత్యాల రూరల్ మీడియా టుడే- ఆగస్టు 7**
జగిత్యాల జిల్లాలో గత రెండు రోజులుగా సంచలనమైన మోడల్ స్కూల్ నుండి బాలిక అదృశ్యమైన కేసు ఎట్టకేలకు సుఖాంతమైంది..జగిత్యాల రూరల్ ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థిని త మధ్యప్రదేశ్ లోని తన సొంత గ్రామమైన బలియార్ చేరుకుంది. కండ్లపల్లి మోడల్ స్కూల్ 7వ తరగతి విద్యార్థిని హస్తా సురక్షితం గా జగిత్యాల బస్టాండ్ వరకు ఆటోలో వెళ్లి బస్టాండ్ నుండి మంచిర్యాల వెళ్లి అక్కడినుండి రైలు లో మధ్యప్రదేశ్ బలియార్ చేరుకుంది. మధ్యప్రదేశ్ రైల్వే పోలీసులు జగిత్యాల పోలీసులకు సమాచారం ఇవ్వగా తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ పెద్దనాన్న వద్ద ఉన్నట్లు తెలిపారు. పోలీసులు 24 గంటల్లో కేసును 'ధర్పాన్' పోలీస్ యాప్ ద్వారా విద్యార్థిని ఆచూకీ గుర్తించారు. విద్యార్థిని తన క్లోజ్ ఫ్రెండ్ మరొక స్కూల్ లో చేరటంతో తనకు మాట్లాడారని ఎవరు లేరు ఎవరు పట్టించుకోవటం లేదు అని మనస్థాపానికి గురై వెళ్ళింది అని విద్యార్థిని ఎస్ఐ ఉమా సాగర్ తెలిపారు

# జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 7:**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీక అని,మానవాళికి వస్త్రాలను అందిస్తూ సమాజానికి అపూర్వమైన సేవ చేస్తున్న నేతన్నల కృషి చిరస్మరణీయమని అన్నారు .తరతరాలుగా చేనేత వృత్తిని కొనసాగిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు, కళా వైభవానికి విశిష్టమైన గుర్తింపును తీసుకొచ్చిన ప్రతి చేనేత కుటుంబానికి సమాజం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం కల్పిస్తూవిని యోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు.వస్త్రాల కొనుగోలు, పంపిణీలో పారదర్శకత పెంచేందుకు క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా డూప్లికేట్ ఉత్పత్తులకు అడ్డుకట్ట పడటమే కాకుండా, అసలైన చేనేత ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని వివరించారు.ప్రపంచవ్యాప్తంగా తెలుగు చేనేత కళాకారుల ప్రతిభను చాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశంని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చేనేత రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం అవసరమైన అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.వారి జీవనోపాధి మెరుగుపడేందుకు సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ అవకాశాలను మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.అనంతరం అర్హులైన చేనేత కార్మికులకు రుణమాఫీ భరోసా చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.అలాగే చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన నేతన్నలకు అవార్డులను ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం,చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీరేఖ--బాబురావు, యునైటెడ్ వే హైదరాబాద్ సీఈఓ రేఖా శ్రీనివాసన్, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు లవకుమార్, భువనగిరి చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలే సుధాకర్,జిల్లా అధికారులు,చేనేత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ఎడమకాలువకువెంటనే నీళ్లు వదిలి చెరువులు నింపాలి

### భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి రైతులను ఆదుకోవాలి

### నాగార్జునసాగర్ ఆయకట్టు పరిరక్షణ సమితి వ్యవస్థాపక సభ్యులు సప్పిడి శంబిరెడ్డి

**మీడియా టుడే గరేపల్లి ఆగస్టు7:**
వర్షాభావ పరిస్థితులతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రభుత్వం వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని, తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చాలని నాగార్జునసాగర్ ఆయకట్టు పరిరక్షణ సమితి వ్యవస్థాపక సభ్యులు సప్పిడి శంబిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరులతో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని, బోర్లు, బావులు ఎండిపోవడంతో రైతులు, గ్రామీణ ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా పోతిరెడ్డిపాడు, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులకు నీటిని విడుదల చేసి అక్కడి రైతులను ఆదుకోవడం స్వాగతించదగిన విషయమేనని, అయితే ఎడమ కాలువ పరిధిలోని తెలంగాణ రైతుల సమస్యలను కూడా ప్రభుత్వం సమానంగా పరిగణించాలని అన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా నీటి విడుదల లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే అనేక ప్రాంతాల్లో నాట్లు ఆలస్యమయ్యాయని, మరికొన్ని చోట్ల నాటిన వరి నీటి కొరతతో ఎండిపోయే పరిస్థితి నెలకొందని. రైతులు అప్పులు చేసి వ్యవసాయం ప్రారంభించినా సాగునీరు అందక పెట్టుబడులు వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సాగర్ ఎడమ కాలువకు వెంటనే విడతల వారీగా నీటిని విడుదల చేసి మార్గమధ్యంలోని చెరువులు, కుంటలు నింపితే భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని సూచించారు. దీంతో పాటు పశువులకు నీరు అందడమే కాకుండా రైతులు పంటలను కాపాడుకునే అవకాశం ఉంటు ందని ఆయన అన్నారు.రైతు సమస్యల విషయంలో రాజకీ యాలకు అతీతంగా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని, ఎడమ కాలువ పరిధిలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ప్రస్తుత దుస్థితిని దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ నుంచి వెంటనే నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే రైతాం గంలో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.



# SIR ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో 98 శాతం నమోదు పూర్తి

### మిగిలిన అర్హులైన ఓటర్లను నమోదు చేయించేందుకు విస్తృత అవగాహన



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 07 న్యూస్**
కేఎల్ఆర్ సార్ ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని 418, 419, 420 పోలింగ్ బూత్‌లలో ాా×= (ాజూవఏఞ్ఝుశ్రీ ×త్వఅంఅజవ =వజఙంఅశీఅ) ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 98 శాతం ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 418వ పోలింగ్ బూతBLA శివగల్ల రామదాస్, 419వ బూత్ BLA>± చిప్ప సురేష్, 420వ బూత్ BLA కప్పల జయసూర్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ఇన్‌చార్జిగా ాావీజ శివగల్ల యాదయ్య వ్యవహరిస్తున్నారు.అదేవిధంగా ఓూాలు నరసింహ, సత్యనారాయణ, దీూాలుగా వెంకటేశ్వరి, మంజుల, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తు న్నారు.ాా×= కార్యక్రమానికి ఆగస్టు 10 చివరి తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఇంకా నమోదు చేసుకోని అర్హులైన ఓటర్లకు ఫోన్ల ద్వారా సమాచారం అందిస్తున్నారు. అవసరమైన పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ఇప్పటివరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ద్వారా సుమారు 98 శాతం ఓటర్ల నమోదు పూర్తి కాగా, మిగిలిన అర్హులైన ఓటర్ల నమోదును కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు."ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి" అని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# SIR ప్రక్రియను పరిశీలించిన KLR

### GHMC/MLC ఎన్నికల వరకు దీూాలకు ఓటర్ల బాధ్యత

### పని చేసే వారికే పార్టీ, నామినేటెడ్ పదవులు: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 07 న్యూస్**
రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 10తో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ాా×=) ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారమ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) పరిశీలించారు.ఈ సందర్భంగా సరూర్‌నగర్, ఎన్టీఆర్ నగర్, ప్రశాంతిహిల్స్, బడంగ్‌పేట్ డివిజన్లలో ఖూ=, దేప భాస్కర్ రెడ్డి (ఐదీ=) విస్తృతంగా పర్యటించి ాా×= ప్రక్రియ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా దీూాలు, దీూాలు, పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, అబ్జర్వర్లు, కోఆర్డినేటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారమ్స్ డిజిటలైజేషన్ శాతంతో పాటు ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఖూ= సేకరించారు.ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ.. +ఎవీజ, మీజ ఎన్నికల వరకు దీూాలు ఓటర్ల జాబితాపై ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.అలాగే ాా×= ప్రక్రియతో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఖూ= తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు కల్పించే విషయంలో మంత్రులు, ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి తగిన గౌరవం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిదేప భాస్కర్ రెడ్డి (ఐదీ=)లితో పాటు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా SIR కార్యక్రమం

### అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: KLR, DBR

### ప్రజల కోసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచన

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 07 న్యూస్**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ృూజజ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ాా×=) కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతోంది. రామకృష్ణాపురం, ఎన్టీఆర్ నగర్, సరూర్ నగర్ డివిజన్లలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ాా×= ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=), నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, TPCC మెంబర్ దేప భాస్కర్ రెడ్డి (ఐదీ=) మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ాా×= ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని, ప్రజల కోసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను అందించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి, మీ= నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామి గౌడ్, తలాటి రమేష్ నేత, దుబ్బాక శేఖర్, రాజు నాయక్, మహమ్మద్, నబీ, రేణుక తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్వాల చేనేత బ్రాండ్ ను కాపాడుకోవాలి

**చేనేత కార్మికుల సంక్షేమానికి పథకాల వర్తింపు**

**చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు**

**బ్యాంకుల ద్వారా కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు కృషి**

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాలలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (ఆగస్టు 07)**

పట్టు, కాటన్ సమ్మిళితం చేస్తూ గద్వాల చేనేత జరీ చీరలను నేస్తుంటారని, భౌగోళిక గుర్తింపును పొందిన ఈ బ్రాండ్ ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే సంఘాల ప్రతినిధులు బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అర్హులైన కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా జియో టాగ్ నెంబర్లను ఇప్పించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలు కూడా చేనేత వృత్తిలో ఆర్థిక పురోగతి సాధించేలా గద్వాల చేనేత రంగాన్ని పటిష్టం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. వ్యవసాయం తర్వాత దేశంలో అత్యధిక జనాభా చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తోందని, స్వాతంత్ర ఉద్యమంలోనూ గాంధీజీ విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. గద్వాల సంస్థానాధీశులు వందేళ్ళ కిందటే ఇక్కడి కొంతమంది చేనేత కళాకారులను బెనారస్ పంపించి వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించు కునేందుకు ప్రోత్సహించారన్నారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ నేతన్నకు భరోసా, చేయూత, త్రిఫ్ట్ ఫండ్, భీమా, తదితర పథకాలతో ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలు బాధ్యతగా పనిచేసి ఇక్కడి కార్మికుల సంక్షేమానికి పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా చేనేత వస్త్రాలు నేయాలని, ఫలితంగా మార్కెటింగ్ అవకాశాలను విస్తృత పరుచుకోవచ్చన్నారు. ఇటీవల ప్రభుత్వం జిల్లాకు చెందిన చేనేత కార్మికుల రూ.14.23 కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి మాస్టర్ వీవర్స్, సహకార సంఘాల ప్రతినిధులు చేనేత కార్మికుల పిల్లల చదువులకు, వైద్య అవసరాలకు సామాజిక బాధ్యతగా తమ వంతుగా తోడ్పాటును అందించాలని సూచించారు. గద్వాల చేనేత రంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భవిష్యత్తు తరాలు కూడా చేనేత వ్యాపారాలతో ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకొని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే, ఇతర అతిథులు ఇటీవల నూతనంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను, సీనియర్ చేనేత కార్మికులను సన్మానించారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా రూ.85 లక్షల విలువైన నేతన్న భద్రత చెక్కును కార్మికులకు అందజేశారు. అంతకుముందు గద్వాలలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు చేనేత దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి ఇందిర, పలువురు ప్రజా ప్రతినిధులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నేతలు, మాస్టర్ వీవర్స్, చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ నీటి సమస్యపై చర్చ



**మీడియా టుడే ఆగస్టు 7 త్రిపురారం మండల కేంద్రం ( నల్లగొండ జిల్లా బ్యూరో )**

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సమక్షంలో సర్పంచ్, కార్యదర్శి సమస్యల ప్రస్తావనత్రిపురారం, ఆగస్టు 7: త్రిపురారం మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు ఎంపీడీవో విజయకుమారి స్వాగతం పలికారు. సమావేశంలో త్రిపురారం గ్రామపంచాయతీ సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ మాట్లాడుతూ, గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదే అంశంపై గ్రామపంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేంద్రకుమార్ కూడా స్పందిస్తూ, మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సమస్యను తక్షణమే పరిశీలించి, శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోలూరు గ్రామంలో డా. అన్నాభావు సాటే 106వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహింపు

నిర్మల్ జిల్లా, తానూర్ మండలం, కోలూరు గ్రామం:మహనీయులు, ప్రజాకవి, సామాజిక సంస్కర్త డా. అన్నాభావు సాటే గారి 106వ జయంతి సందర్భంగా కోలూరు గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మాధవ్ పటేల్ ఆధ్వర్యంలో డా. అన్నాభావు సాటే చిత్రపటం మరియు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయుడి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ కూడా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ ఉత్తం భలేరావు, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి గైక్వాడ్ గంగాధర్, కొత్తూరు శంకర్, గ్రామ మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని డా. అన్నాభావు సాటే గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, డా. అన్నాభావు సాటే తన రచనల ద్వారా అణగారిన వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నింపిన గొప్ప ప్రజాకవి, సమానత్వ సందేశాన్ని సమాజానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో అన్నాభావు సాటే కమిటీ సభ్యులు, గ్రామ



పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా మహనీయుడికి జైకారాలు నినదిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజాపాలనలోరాజకీయాలకు తావులేదు

**ఆగస్టు15నుంచిఆసరాపింఛన్లు - తిరుమలాయపాలెంలో రూ. 7.00 కోట్ల పనులకు**

**మంత్రి పొంగులేటి శంకుస్థాపన**



**నేలకొండపల్లి ఆగస్టు 7 మీడియా టుడే ప్రతినిధి**

తిరుమలాయపాలెం : అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలంగాణరెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా తిప్పారెడ్డిగూడెం నుంచి రాకాసితండావరకు రూ.2.10 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు,రాజారాంనుంచి తుమ్మగూడెం వరకురూ.4.50 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణపనులకుశంకుస్థాపన చేశారు. అలాగే హైదర్ సాయిపేట,పాతర్లపాడు గ్రామాల్లో రూ.20లక్షల చొప్పున అంచనా వ్యయంతో నిర్మించనున్న పంచాయతీ భవనాలకు భూమిపూజ నిర్వహించారు. సమగ్ర అభివృద్ధే ధ్యేయం. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోఅభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమపాళ్లలో పరుగులు తీయిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలస్వరూపాన్ని మార్చేందుకుభారీగానిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. తిప్పారెడ్డిగూడెం అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 35.55 కోట్లు, హైదర్‌సాయిపేటకు రూ. 37 కోట్లు, పాతర్లపాడుకు రూ. 29.25 కోట్లు,రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు. రైతాంగానికిమద్దతు ధరతో పాటువరికి క్వింటాలుకురూ. 500 బోనస్, ఎకరాకురూ.6 వేల రైతు భరోసాజమచేశామని గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్లు పారదర్శకం. ఎదలసొంతింటి కలనునెరవేర్చేందుకు ˆరాష్ట్రవ్యాప్తంగావిడతలవారీగా8లక్షలఇందిరమ్మఇళ్లనుమంజూరుచేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎవరికీఒక్కరూపాయిచెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ప్రతి సోమవారం క్షేత్రస్థాయి ప్రగతి ఆధారంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే బిల్లులు జమ చేస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే రెండో విడత ప్రొసీడింగ్స్. అందజేస్తామన్నారుఆగస్టు 15 నుంచి నూతన ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర౯.పి.శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్,డిపిఓ వినోద్‌మార్, ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్,స్థానికప్రజాప్రతినిధులు,అధికారులుపాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం సమయానికి బస్సులు నడపాలని డిపో మేనేజర్‌కు టీజీవిపి వినతి

**మీడియా టుడే: బోధన్, ఆగస్టు 7 (నిజామాబాద్ జిల్లా):** తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవిపి) ఆధ్వర్యంలో విద్యార్థుల రవాణా సమస్యలను పరిష్కరించా లని కోరుతూ బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజీవిపి బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామాల నుంచి బోధన్ పట్టణంలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు వచ్చే విద్యార్థులు బస్సుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు సమయానికి తరగతులకు చేరుకునేలా ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సులు నడపాలని, అవసరమైన గ్రామాల మీదుగా ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల



రద్దీకి అనుగుణంగా అన్ని గ్రామాలకు సమయపాలనతో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవిపి పట్టణ కార్యదర్శి వీరేష్, రావి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# చీర్యాల ప్రాథమిక పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర ఆగస్టు 07**

జిల్లాలోని చీర్యాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కన్వీనర్ బోడ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనినటులు, న్యాయవాది సీవీఎల్ నర్సింహ రావు మాట్లాడుతూ జాతీయ జెండా ఔన్నత్యాన్ని పెంచేవిధంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని, ప్రతి భారతీయుడిగా మనమందరం ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరావేయాలని కోరారు. విద్యార్థులు జాతీయ జెండాలను ఎత్తి పట్టి తమ యొక్క దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కోల బాల్ రాజ్ యాదవ్, హర్ ఘర్ తిరంగా అధ్యక్షులు అబ్రబోయిన జంగాలు, కోల మల్లేష్ యాదవ్,రామిడి భూపాల్ రెడ్డి,ఏలూరి సత్యనారాయణ, ఏలూరి రాజు, సుదర్శన్ ,ప్రధానోపాధ్యాయులు శశిరేఖ, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, జనార్దన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెస్ స్వామినాథన్ జయంతి వేడుకలు



**మంథని, ఆగస్టు 07 (మీడియా టుడే):**

పెద్దపెల్లి జిల్లా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్ స్వామి నాథన్ జయంతిని ఐక్యూ ఏసీ ,ఎన్ఎస్ఎస్, వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో ఆకలిని రూపుమాపి ఆహార భద్రతను సాధించిన ప్రముఖ భారతీయ జన్యు శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ అని ఆయన ఆశయాలను విద్యార్థులు ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు శేఖర్ మాట్లాడుతూ ఒకప్పుడు విదేశాల నుండి ఆహారాన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుండి ప్రస్తుతం ఆహారాన్ని విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరేలా కృషిచేసిన వ్యక్తి ఎంఎస్ స్వామినాథన్ అని వారి జీవిత విశేషాలను వారు చేసిన ప్రయోగాలను హరిత విప్లవం గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణ ,అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, దుర్గం కృష్ణ,రజిత , రామకృష్ణ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ IIITలో సీటు సాధించిన కంపసాగర్ విద్యార్థిని

**మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో )**



త్రిపురారం, ఆగస్టు 7: త్రిపురారం మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని ధూపాటి తేజశ్రీ మహబూబ్‌నగర్ ×××లో ప్రవేశానికి ఎంపికై ప్రతిభ చాటింది. 2025--2026 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన తేజశ్రీ, 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి ఈ ఘనతను అందుకుంది. ఆమె సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికంటి వెంకటేశ్వర్లు, తరగతి ఉపాధ్యాయుడు కసిబోయిన కిరణ్ కుమార్‌తో పాటు ఇతర అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ధూపాటి తేజశ్రీని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని పేర్కొన్నారు.

## జనగణన హ్యాండ్‌బుక్ సమాచారాన్ని నాణ్యతతో సేకరించాలి

**రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:**

జనగణన--2027 సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (ఐజఎదీ) కోసం క్షేత్రస్థాయిలో నాణ్యమైన, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ, హానరోరియం పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతి హోళికేరి మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, చేతివృత్తులు, గ్రామాల ప్రత్యేకతలు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ డైరెక్టరీ షెడ్యూల్ ద్వారా పౌర సదుపాయాలు, పరిశ్రమలు, సామాజిక వసతులు, మురికివాడలకు సంబంధించిన వివరాలను ఛార్జ్ ఆఫీసర్లు (మున్సిపల్ కమిషనర్లు) నియమించిన అధికారులు నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో జీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు అవసరమైన సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల వివరాలను డీసీహెచ్‌బీ పోర్టల్, మొబైల్ అప్లికేషన్ ద్వారా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే విలేజ్ డైరెక్టరీ సమాచారాన్ని 31 డిసెంబర్ 2025ను ప్రామాణిక తేదీగా తీసుకుని రెవెన్యూ గ్రామాల వారీగా మొబైల్ అప్లికేషన్ ద్వారా సేకరించాలని తెలిపారు. సమాచార సేకరణ ప్రక్రియను ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8, 2026 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సాధనకు మందకృష్ణ మాదిగ పోరాటమే స్ఫూర్తి

**గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం కోసం ఉద్యమమే ఆరోగ్యశ్రీకి బాట**

**పేదలకు నాణ్యమైన వైద్యం అందే వరకు ఉద్యమాలు కొనసాగుతాయి**



**ఉప్పల్, ఆగస్టు 7(మీడియా టుడే ప్రతినిధి):** మల్కాజ్‌గిరి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఇన్‌చార్జిలు, జిల్లా ఇన్‌చార్జిలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు మాట్లాడుతూ, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమమే ఆరోగ్యశ్రీ పథకానికి పునాది వేసిందని పేర్కొన్నారు. జాతీయ ఇన్‌చార్జిలు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల ఫలితంగానే పేదలకు వైద్యం హక్కుగా మారిందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలకు కూడా అదే స్ఫూర్తిగా నిలిచిందన్నారు. జిల్లా ఇన్‌చార్జిలు మాట్లాడుతూ, గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో జరిగిన పోరాటం ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో ఈ పథకం కీలకంగా మారిందన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ స్థాయి వైద్యం పూర్తిస్థాయిలో అందే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు లక్ష్మణ్ మాదిగ (జిల్లా ఇన్‌చార్జి), కేశపాగ రాంచందర్ మాదిగ (జాతీయ నాయకుడు), పంగ ప్రణయ్ మాదిగ (మాజీ జిల్లా అధ్యక్షుడు), బచ్చలికూర స్వామి మాదిగ, కోరపాక అంజి మాదిగ (సీనియర్ రాష్ట్ర నాయకులు), బత్తిని శివ మాదిగ (జిల్లా నాయకుడు), వినయ్ (వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకుడు), మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు మనోహర్, ఎల్ల సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సుత్తారిపల్లి నుంచి బీఆర్‌ఎస్‌కు భారీ మద్దతు

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకుల హామీ**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:** తెలంగాణ ప్రజల విశ్వాసం బీఆర్‌ఎస్‌పైనే ఉందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. రామాయంపేట మండలం సుత్తారిపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, "కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు భరోసా. రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం" అని పేర్కొన్నారు. అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్న ఆయన, పార్టీ జెండా కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు బీఆర్‌ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం సుత్తారిపల్లి నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి వారి అభిప్రాయాలను తెలుసుకుని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు బానప్పగారి నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్యరెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, నాగరాజు, జయరాంరెడ్డి, ఏర్పుల స్వామి, అక్కల స్వామి, పులిమామిడి ఏసు, దాకుల సత్తయ్య, సిద్ధ రాములు, ఆర్‌సి నర్సింలు, స్వామి అంజయ్య, దేవారం రాగి అంజయ్య, పి. స్వామి, వార్డు సభ్యుడు స్వామి దయాకర్, పి. పోచయ్య, శ్రీశైలం, ఆర్‌పి ఈశ్వర్, రమేష్, సత్తయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: బ్లాక్‌స్పాట్‌లను పరిశీలించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:** మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా చీఎ-44 జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికంగా జరిగే బంగారమ్మ టెంపుల్, కుచారం గ్రామం వద్ద ఉన్న బ్లాక్‌స్పాట్‌లను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చీఎ-44 నుంచి గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు, డివైడర్ ఓపెనింగ్‌లు ఉన్న ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ, ప్రమాదాలకు దారితీస్తున్న పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పారిశ్రామిక ప్రాంతాలు అధికంగా ఉండటంతో భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయని, ముఖ్యంగా యూ-టర్న్ ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. అనంతరం చీనా× రీజినల్ మేనేజర్ రంగారావుతో సమావేశమైన ఎస్పీ, ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ--చీనా× సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా చర్యలు, డివైడర్ ఓపెనింగ్‌ల వద్ద రక్షణ ఏర్పాట్లు, గ్రామాల అనుసంధాన రహదారుల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్‌తో పాటు చీనా× అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సొంత నిధులతో గుర్రపు డెక్క ఆకు తొలగింపు



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 07** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వంత నిధులతో భీమ లింగం కాలువ వెంట దట్టంగా పెరిగిన గుర్రపు డెక్క ఆకును వలిగొండ చెరువు నుండి ముద్దాపురం వరకు హిటాచి యంత్రం ద్వారా తొలగిస్తున్నారు. వలిగొండ చెరువు నుండి మొదలుకొని మల్లెపల్లి వెలవర్తి మొగిలిపాక మీదుగా ముద్దపురం వరకు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కే ఆకును తొలగించేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. భీమలింగం కాలువ పరిధిలోని రైతులు గుర్రపు డెక్క ఆకుతో దిగువ ప్రాంత రైతులకు సాగునీరు సక్రమంగా అందడం లేదని ఆకును తొలగిస్తేనే సాగునీరు అందుతుందని ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆకును తొలగించాలని కోరడం తో ఆయన వెంటనే స్పందించి తొలగింపు చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం రోజు వలిగొండ చెరువు వద్ద ఎమ్మెల్యే ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో హిటాచి వద్ద కొబ్బరికాయ కొట్టి ఆకుల తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ గుర్రపు డెక్క ఆకు తొలగింపుతో దిగువ ప్రాంత రైతులకు సాగునీరంది బీడు పడిన భూములు సస్యశ్యామలం కానున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసే రవి వైస్ చైర్మన్ జంగారెడ్డి నాయకులు పలుసం సతీష్ గౌడ్ గంగాపురం సతీష్ గౌడ్ కంచనపల్లి ముద్దాపురం గ్రామాల సర్పంచ్ లు రేస్ బుచ్చిరెడ్డి సామ రాం రెడ్డి బత్తిని లింగయ్య పబ్బు సురేందర్ గౌడ్ కాసుల వెంకన్న గౌడ్ కొండూరు సాయి చిలుగూరి సత్తిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత టీఎంయూ తోనే సాధ్యం



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 07)** గద్వాల్ డిపోలో వి కొండా చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీఎంయూ ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామరెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ పర్యటన జరగగా భారీ ఎత్తున హాజరైన కార్మిక శ్రామిక,ఉద్యోగులతో ఉత్తేజపూరితంగా సాగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ సమ్మెకాలం లో మంత్రివర్గంతో జరిగిన చర్చలను తెలియచేశారు. ఆర్టీసీ లో జరిగే చివరి ఎన్నికలు ఇవి విజ్ఞతతో ఆలోచించి టీఎంయూ కి ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ విలీనం వల్ల కలిగే ప్రయోజనాలు కార్మికులకు తెలియచేస్తూ పక్క రాష్ట్రం లో లాగా కాకుండాసరైన,మేలైన విలీనం,ఉద్యోగ భద్రత,మెరుగైన మాస్టర్ పే స్కేల్ జరగాలంటే అది టీఎంయూ ద్వారానే సాధ్యమని తెలిపారు. గద్వాల్ డిపోలో టీఎంయూ ని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని డిపోల లోను భారీ స్పంధన కనపడుతుంది తప్పక విజయకేతనం ఎగరేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిరంజన్,స్టేట్ సెక్రెటరీ రేకులు పల్లి శేశన్న, మరియు,రీజినల్ కమిటీ మెంబర్లు సంపత్ కుమార్,గోపాల్ రెడ్డి చంద్రకళ డిపో స్థాయి నాయకులు పి వి భాస్కర్ రెడ్డి, సెక్రెటరీ,టి సుధాకర్ చైర్మెన్ డి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ భీంసేన్ ప్రచారకార్యదర్శి మరియు భారీ ఎత్తున కార్మిక శ్రామిక,ఉద్యోగులు హాజరయ్యారు.

# విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వారోత్సవాలును జయప్రదం చేయండి



**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్07.** ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరుగు వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం జై గౌడ ఉద్యమం జిల్లా ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కేశ గాని నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన హుజూర్ నగర్ శ్రీశ్రీ శ్రీ కంఠమహేశ్వర సురమాంబ తల్లి దేవాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు ముఖ్య అతిథులుగా గౌడ జాతి ముద్దుబిడ్డ హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి గౌడ సోదరులు సోదరీమణులు పెద్ద ఎత్తున అందరూ శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలకి అందరూ తరలిరావాలని కోరారుఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నూతనంగా హుజూర్నగర్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణ గౌడ్ ని గౌడ కుల పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాస రావు న్యాయవాది బాలకృష్ణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డ్ ఎస్సై దొంతగాని నాగేశ్వరరావు గౌడ్ జై గౌడ జాతీయ ఉద్యమం జాతీయ ఉపాధ్యక్షులు నారగోని శంకర్ గౌడ్ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ గాని నరసింహ గౌడ్ గీత కార్మిక సంఘం అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్, బెల్లంకొండ అమర్ గౌడ్, వీరమల్ల రామకృష్ణ గౌడ్, పులి గోవింద గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, సోమ గాని మహేష్ గౌడ్, పుట్ట నరసింహ గౌడ్, గండు అర్జున్ గౌడ్,నర్సింగ్ సతీష్ గౌడ్, కుక్కడపు నరేష్ గౌడ్, గండు సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# పాపన్నపేటలో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు




**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7**

పాపన్నపేట మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని చేనేత సహకార సంఘంలో శుక్రవారం నాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈకార్యక్రమానికి మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు, మెదక్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బోద్దుల సంతోష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేనేత జాతి పిత కొండా లక్ష్మణ్ బాపూజీ,మార్కండేయ మహరాజ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట పద్మశాలి సహకార సంఘం అధ్యక్షులు కొడపాక విట్టల్,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్,డైరెక్టర్ లు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోగారంలో బ్యాటరీల దొంగతనాకి యత్నం

**పట్టుకున్న స్థానికులు పోలీసులకు అప్పగింత**




మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 07 కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని బోగారం గ్రామంలో శుక్రవారం బ్యాటరీలను చోరీ చేయడానికి ప్రయత్నించిన ఇద్దరు అనుమానిత వ్యక్తులను స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని అదుపులోనికి తీసుకొని గతంలో జరిగిన దొంగతనాల కేసులలో వీరికి ఏమైనా సంబంధాలు ఉన్నాయి అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.

# నేటి నుండి జరిగే 48వ చాతుర్మాస్య మహోత్సవాలకు రాష్ట్ర చైర్ పర్సన్ సరితమ్మ ను ఆహ్వానించిన చింతరేవుల ఆలయ పురోహితులు.



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 07)

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామము నందు 18వ శతాబ్దంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము శ్రీ వ్యాసరాయలచే ప్రతిష్టించబడి శ్రీ శేషదాసుల వారిచే బహిర్గతమైన శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానము నందు శ్రీశ్రీశ్రీ 1008 శ్రీ విద్యాధీశ తీర్థ శ్రీపాదుల వారు మరియు శ్రీశ్రీశ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు పలిమారు మఠం,ఉడిపి పీఠాధిపతుల48వ చాతుర్మాస్య మహోత్సవములుఈనెల 08 నుంచి సెప్టెంబర్ 25 వరకు జరిగే మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల సహకార కార్పొరేషన్ చైర్ పర్సన్ సరితమ్మ గారికి ఆలయ అర్చకులు ధరూర్ కిష్టచార్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు కిష్టచార్యులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు,చింతరేవుల సురేష్,గోనుపాడ్ శ్రీనివాస్ గౌడ్,గుడ్డెందొడ్డి నర్సింహులు,రామకృష్ణ, రాములు తదితరులు ఉన్నారు

# ఘనంగా కుంభం పౌండేషన్ చైర్మన్ యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు




**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 07**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద యువ నాయకురాలు కుంభం పౌండేషన్ చైర్మన్ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను వలిగొండ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ బత్తిని నగేష్ వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు ను ప్రజలకు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ కుంభం కీర్తి రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుని రాజకీయాలలో అత్యుత్తమ పదవులు అధిరోహించాలని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామిని కోరుతూ ఆమెకు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో తులతూగుతూ ఉండాలని కోరుతూ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి వలిగొండ ఉపసర్పంచ్ మల్ల మాధవి వెంకటేశం సింగిల్ విండో డైరెక్టర్లు ఎమ్మె మల్లేశం బంగారి మహిపాల్ శాఖ గ్రంథాలయ అధ్యక్షులు అదిమూలం సోమేశ్ మేరు మాజీ ఎంపీటీసీలు పల్సం సతీష్ సామ రాంరెడ్డి బత్తిని లింగయ్య బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న కొండూరి భాస్కర్ అయిటిపాముల రవి గంగాదారి రాములు ఉక్కుర్తి స్వామి చిలుగూరి సత్తిరెడ్డి బత్తిని వరుణ్ కుమార్ కొండూరి సాయి ఎమ్మె లింగస్వామి అబ్దుల్ సమ్మద్ దండే మల్లికార్జున్ మారగోని నరసింహ బత్తిని రవి తదితరులు పాల్గొని కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మీడియా టుడే
శనివారం, ఆగస్టు 8, 2026

## ధర్మానగూడ ఉప సర్పంచ్‌పై ముగ్గురి దాడి!



**యాచారం,ఆగస్టు 7(మీడియా టుడే):**
మండల పరిధిలోని ధర్మానగూడ గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. గ్రామాభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఉప సర్పంచ్ గౌర నాగరాజుపై ముగ్గురు వ్యక్తులు అకస్మాత్తుగా దాడికి తెగబడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనుల వద్ద ఉప సర్పంచ్ గౌర నాగరాజు దగ్గరుండి పనులను చూస్తున్నారు. ఆ సమయంలో అక్కడికి చేరుకున్న బండ చెన్నయ్య, శ్రీశైలం, శ్రీనివాస్ అనే ముగ్గురు వ్యక్తులు రోడ్డు పనులను అడ్డుకుంటూ ఉప సర్పంచ్‌తో తీవ్ర వాగ్వాదానికి దిగారు. అనంతరం నాగరాజును అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ, ప్రజా ప్రతినిధి అనే కనీస గౌరవం కూడా లేకుండా ఆయనపై భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ అకస్మాత్ పరిణామంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం బాధితుడు ఉప సర్పంచ గౌర నాగరాజు మాట్లాడుతూ.. కొందరు కావాలనే గ్రామ అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇటువంటి పనులకు ఆటంకం కలిగించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తనపై దాడికి పాల్పడిన బండ చెన్నయ్య, శ్రీశైలం, శ్రీనివాస్‌లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ యాచారం పోలీస్ స్టేషన్‌లో నాగరాజు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 07...**
నిజామాబాద్‌లోని సుభాష్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ లో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏజీఎం సూర్యవంశి శివాజీ హాజరై విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టత,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ-కిడ్జ్ కల్పనా మేడమ్, ఈ-చాంప్స్ అజీమా,హైస్కూల్ జెడ్సీఓ రాకేష్ సర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు బోనాల పండుగను ప్రతిబింబించే సాంప్రదాయ వేషధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి బోనాలు, పోతురాజు, తెలంగాణ జానపద కళారూపాలు మరియు సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు అందరినీ అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు,భక్తి గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.చందనా మాట్లాడుతూ... విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు భారతీయ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలు మరియు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవం,ఐక్యత, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగను ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా నిర్వహించారు.

## స్నేహ సొసైటీలో వైభవంగా బోనాల జాతర



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 07..**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారక రామనగర్ లో గల స్నేహ సొసైటీలో శుక్రవారం వైభవంగా బోనాల జాతర నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో అంగరంగ వైభవంగా బోనాల జాతర కొనసాగింది. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ భవనం నుండి సమీపంలోని పోలేరమ్మ ఆలయం వరకు బోనాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ బోనాల జాతర కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ జరీనా ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లు వివిధ వేషధారణలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసంలో శుక్రవారం చివరి రోజు కావడంతో బోనాల జాతర ఆకట్టుకుంది. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య ఆధ్వర్యంలోనే ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ... ఆషాడ మాసంలో బోనాల పండుగ నిర్వహించడం ఆడవాయితీగా వస్తుందన్నారు. స్నేహ సొసైటీలో గత 2014 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ పండుగ బోనాలను జరుపుకుంటున్నారని,అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ బోనాల కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ జ్యోతి, రాజేశ్వరి,వీరేశం, స్నేహ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:**
ఈ నెల 15న నిర్వహించనున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా మినీ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నందున గ్రౌండ్, వేదికను పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలకు తగిన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించే స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన ప్రగతి సందేశాన్ని సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి ఆదేశించారు. వేడుకల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు. పరేడ్ గ్రౌండ్‌లో పారిశుధ్య పనులు చేపట్టాలని మెదక్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులకు తాగునీటి బాటిళ్లు అందుబాటులో ఉంచాలని, జాతీయ భావాన్ని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, పార్కింగ్, బారికేడ్లు, బందోబస్తు తదితర భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబాదాస్ రాజేశ్వర్, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

### - చేనేత ఉత్పత్తులను ఆదరించి కార్మికులకు అండగా నిలవాలి: డాక్టర్ దుస్సా సమ్మయ్య

**మణుగూరు, ఆగస్టు 7(మీడియా టుడే ):**
మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి, మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ, 1905 ఆగస్టు 7న కలకత్తాలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ వేడుకలు నిర్వహించడం చేనేత రంగానికి గౌరవప్రదమైన విషయమని అన్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ కులవృత్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించి, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, గౌరవ అధ్యక్షులు కొరివి బసవయ్య, తుమ్మ లక్ష్మీనారాయణ, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, వెన్నం వెంకట్రావు, సిరిపురం కోటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, దాసరి విశ్వేశం, తాటి సత్యనారాయణ, దాసరి అనిల్ కుమార్, వెనగాల వెంకటేశ్వర్లు, ఆమంచి సత్యనారాయణ, భోగ



గోపి, ఊసకోయల రాజశేఖర్, శ్రీరామ్ రమేష్, ఆడప శ్రీనివాస్, వెనగాల ఇస్తారి, కొరివి రంగయ్య, అడిచర్ల కొమరయ్యతో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

### క్షిపణి సాంకేతికపై ప్రత్యక్ష అవగాహన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 7 :**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాల విద్యార్థులు, భారతదేశంలోని ప్రముఖ రక్షణ ఉత్పాదక సంస్థలలో ఒకటైన భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)ను సందర్శించి, భారతదేశపు అధునాతన క్షిపణి సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహనతో పాటు విలువైన పారిశ్రామిక అనుభవాన్ని పొందారు. ఈ పర్యటన సందర్భంగా, విద్యార్థులు ఆధునిక క్షిపణి సాంకేతికతలపై ఒక విజ్ఞానదాయక సదస్సులో పాల్గొన్నారు. అలాగే వారికి మిలన్, కొంకుర్స్, ఇన్వర్, కొంకుర్స్-ఎం వంటి ట్యాంక్ విధ్వంసక గైడెడ్ క్షిపణి వ్యవస్థల గురించి బీడీఎల్ అధికారులు పరిచయం చేశారు. అంతే కాకుండా, ఆస్ట్రా గగనతల క్షిపణి, దానిని ఎస్.యూ-30, మిరాజ్ యుద్ధ విమానాలలో అనుసంధానించడం గురించి తెలుసుకునే అవకాశం కూడా వారికి లభించింది. గీతం విద్యార్థి బృందం బీడీఎల్ లోని ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాన్ని పర్యటించి, అక్కడ అత్యంత కచ్చితత్వంతో కూడిన సీ.ఎన్.సీ. మెషిన్లు, కీలకమైన క్షిపణి భాగాల ఉత్పత్తిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కొంకుర్స్ క్షిపణి లాంచర్ వ్యవస్థ ప్రత్యక్ష ప్రదర్శన, క్షిపణి అసెంబ్లీ విభాగాన్ని సందర్శించడం ద్వారా, అధునాతన క్షిపణి వ్యవస్థల తుది అసెంబ్లీ, మోహరింపు యంత్రాంగాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగింది. రక్షణ ఇంజనీరింగ్, ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలపై విద్యార్థుల అవగాహనను గణనీయంగా పెంచింది. అదే సమయంలో, తరగతి గది అభ్యాసాన్ని పారిశ్రామిక అనుభవంతో అనుసంధానించడం ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెప్పింది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయంతో జరిగిన ఈ పారిశ్రామిక పర్యటన, 30 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులకు భారతదేశపు స్వదేశీ క్షిపణి ఉత్పాదక సాంకేతికతలు, అధునాతన రక్షణ ఉత్పత్తి వ్యవస్థలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది. గీతం విద్యార్థి బృందాన్ని బీడీఎల్ మానవ వనరుల విభాగాధిపతి గంగయ్య స్వాగతించగా, అదే విభాగానికి చెందిన శిక్షణాధికారి నందని, ఇతర అధికారులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి బీడీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) నాగేశ్వరరావు, దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో క్రమశిక్షణ, సమష్టి కృషి, సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బీడీఎల్ యాజమాన్యం, సాంకేతిక నిపుణులు చూపిన ఆత్మీయ ఆతిథ్యానికి, అలాగే విద్యార్థులకు సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించినందుకు గీతం బృందం కృతజ్ఞతలు తెలియజేసింది. పారిశ్రామిక సందర్శనను విజయవంతంగా నిర్వహించి, భారతదేశ రక్షణ సాంకేతిక రంగంలో అనుభవపూర్వక అభ్యాసానికి వీలు కల్పించినందుకు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం నెలవారీ తనిఖీ నిర్వహించిన కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:**
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, భద్రతను నిర్ధారించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం (జుఎవీ) గోదాంను నెలవారీగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాం సీల్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించిన కలెక్టర్, ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా 24 గంటలూ పకడ్బందీ భద్రతా ప్రమాణాలను అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్



సెల్ సూపరింటెండెంట్ హర్ దీప్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**చిట్కుల్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ..**

**ఘన స్వాగతం పలిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. గ్రామ ప్రజలు**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 7 :**
గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలనీ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం



ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.

# శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గ అమ్మవారు.

**మణుగూరు,ఆగస్టు07(మీడియా టుడే):**



మణుగూరు పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శాకంబరి అలంకరణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకంబరి అవతారంలో వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కళ్యాణ్ స్వామి మాట్లాడుతూ, శాకంబరి దేవి అన్నపూర్ణ స్వరూపిణిగా సకల జీవరాశులకు ఆహారాన్ని ప్రసాదించే దైవమని తెలిపారు. శాకంబరి అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడం విశేష పుణ్యఫలాన్ని కలిగిస్తుందని, అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుభిక్షం, శాంతి, సౌభాగ్యం చేకూరాలని ఆకాంక్షించారు. శాకంబరి అలంకరణ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "నల్ల పోచమ్మ అమ్మవారి సన్నిధిలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 7**

– కుత్బుల్లాపూర్ డివిజన్ 131 సంజీవయ్య నగర్ లోని నల్లపోచమ్మ దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, జె. విజయ్ గుప్త, పెంటని ఉమామహేశ్వర్, జూలూరి వీరేందర్ గుప్త, దాస్, కనకయ్య, క్రిష్ణ చారి, గంగాధర్, విజయ్, శ్రీధర్, దుర్గా పతి, రాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, రాకేష్ జాలిగం, అజయ్, సిద్దులు, నసీరుద్దీన్, నగేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 7**



ఎల్లమ్మ పోచమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి – గాజుల125 రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ -బి కాలనీలోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు యాదవ్, నర్సింగ్ రావు, తిరుపతి యాదవ్, అమర్నాథ్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, ప్రసాద్, శంకర్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, దూలప్ప, సింగారం మల్లేష్, శేఖర్, శివ నాయక్, జునైద్, సుజాత పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), ఆగస్టు 7 న్యూస్ :**



ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ మహిళల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ఆటపాటలు, జానపద గీతాలతో సందడి చేశారు. గోరింటాకు పెట్టుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆషాఢ మాస సంప్రదాయాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల మధ్య ఆత్మీయత, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో మీర్‌పేట్ మాజీ మహిళా అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత బాలరాజ్ కీలక పాత్ర పోషించారు. ఏర్పాట్లను సుర్విలత, బిందు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు, వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

# వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి



**ములుగు కలెక్టరేట్ ఆగస్టు07(మీడియా టుడే)**

జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన సంచాలకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం- న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో అన్ని చార్జ్‌ల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేందుకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్ బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై క్షేత్ర సిబ్బందికి తగు శిక్షణ అందించాలని తెలిపారు. చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ ఫంక్షనరీలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. హ్యాండ్ బుక్ పార్ట్ – ఎ లో గ్రామ, పట్టణ డైరెక్టరీలు,-ార్ట్ – బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలు పొందుపరచబడి ఉంటాయని, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా / వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సమాచార సేకరణ, వెబ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాకు సంబంధించిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేత

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాదు ఆగస్టు 7 (మీడియా టుడే ప్రతినిధి):** నిజామాబాద్ నగరంలోని పలు రోడ్లు,వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి శుక్రవారం కేంద్ర రోడ్డు మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు,రైల్వే స్టేషన్, నాందేవాడ అదనపు వంతెన ( ఆర్ వో బీ ) మంజూరుచేయాలని కోరడం జరిగిందన్నారు. అలాగే సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లమ్మ గుట్ట వద్ద ఆర్ యూబీ ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రెండింటికి రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు. అలాగే నిజామాబాదులోని రేడియో స్టేషన్ నుంచి ముదక్ పల్లి పాత జిపి ఆఫీస్ వరకు రూ.30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు కోసం ప్రతిపాదించడం జరిగిందన్నారు. వర్ని జంక్షన్ నుంచి నిజామాబాద్, డిచ్పల్లి, ఇందల్వాయి, భీమ్గల్ మీదుగా కమ్మర్పల్లి వరకు నగరాన్ని కలుపుతూ 107 కిలోమీటర్ల పొడవుతో కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనను కూడా అందజేశామన్నారు. మరొక రోడ్డు నగరంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం,దుబ్బ మీదుగా కాలూర్ రోడ్డు ను పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి అభయ్ పాటిల్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.



# ఉపాధ్యాయవిద్యారంగసమస్యలనుతక్షణమేపరిష్కరించాలి

**సమస్యలపైస్పందించకపోతే పోరునుఉద్ధృతంచేస్తాం**

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ**



**నేలకొండపల్లి ఆగస్టు 7 మీడియా టుడే ప్రతినిధి**

నల్లబ్యాడ్జీలతోఉపాధ్యాయులనిరసనఉపాధ్యాయ,విద్యారంగసమస్యలనుతక్షణమేపరిష్కరించాలని సమస్యలపై స్పందించకపోతే పోరును ఉదృతంచేస్తామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులనిరసన ఉపాధ్యాయులువిద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పురస్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు విద్యారంగం ఎదుర్కొంటున్నసమస్యలపట్ల ప్రభుత్వనిర్లక్ష్యాన్నివ్యతిరేకిస్తూ శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలోమండలవ్యాప్తంగా ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించాలనికోరుతూనల్ల బ్యాడ్జీల నుధరించి విధులకు హాజరై,నిరసన ప్రదర్శనలు చేశారు. నేలకొండపల్లిలోని బాలికల ప్రాథమిక పాఠశాల నందుజరిగిననిరసన ప్రదర్శనలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డీఏలను ,బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని, గురుకుల, కేజీబీవీ, యుఅర్ఎస్, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్, గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతుల బదిలీల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు నష్టదాయకంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న కాలంలో సమస్యల పరిష్కారం కోరుతూ పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టి గురవయ్య, ఉపాధ్యాయులునాగుల్ మీరా,ప్రభాకర్ రావు, శ్రీనివాసరావు,నగేష్,కరుణశ్రీ, ఫణికుమారి, సూర్యకుమారి, సుజాత, మంగమ్మ, నరేష్,స్వాతి,అనూష. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని చెప్పిన జిల్లా కలెక్టర్

## ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

## విద్యార్థి మృతి అత్యంత దురదృష్టకరం-బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.



**నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ మీడియా టుడే ప్రతినిధి**

ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్న త పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంక సందర్శించారు. ఈ నెల 6వ తేదీన ఆ పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి రంజిత్ పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన దురదృష్టకర ఘటన నేపథ్యంలో కలెక్టర్ పాఠశాలను సందర్శించి, విద్యార్థి పాముకాటుకు గురైన తరగతి గది, కిటికీలు, పాఠశాల పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థి మృతి పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారికి ప్రభుత్వం అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. అయినప్పటికీ ఎక్లాస్‌పూర్ పాఠశాలలో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పాఠశాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల వెనుక భాగంలో ఉన్న పొదలు, చెట్లు, కొండ ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచి, విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం అందేలా ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు పంపించామని, అర్హత మేరకు త్వరితగతిన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌తో సమన్వయం చేసుకొని పాఠశాలలో టాయిలెట్లు, బాత్ రూములు, భద్రతా గోడలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పరిపాలనా అనుమతులను (సాంక్షన్లు) తక్షణమే మంజూరు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న కలెక్టర్, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా సమీక్షించి, అవసరమైన చోట మరమ్మతులు, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషణ

### - సర్పంచ్ జ్యోతి మహేష్



**మీడియా టుడే, ఆగస్టు 7, జగదేవ్‌పూర్:**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జగదేవ్‌పూర్ మండలంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం సర్పంచ్ జ్యోతి మహేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువుల ఆరోగ్య సంరక్షణలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.తల్లిపాలు తాగే పిల్లల్లో విరేచనాలు, న్యుమోనియా, చెవి, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. తల్లిపాలలోని పోషకాలు పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు మెదడు అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మాధవి, గ్రామంలోని శిశువుల తల్లులు పాల్గొన్నారు.

## నందిపాడులో రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**మీడియా టుడే ఆగస్టు 7 ( నల్లగొండ జిల్లా బ్యూరో )**

మిర్యాలగూడ రూరల్: జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ రూరల్ పోలీసులు, డీటీఆర్‌బీ (ఱ=దీ) అధికారులతో కలిసి శుక్రవారం నందిపాడు గ్రామంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో వాటర్‌ట్యాంక్ తండా, ఐలాపురం, నందిపాడు గ్రామాల రహదారి భద్రత కమిటీ సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ కమిటీల పాత్ర, బాధ్యతలను అధికారులు వివరించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని వివరించడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.అనంతరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన రెండు బ్లాక్ స్పాట్‌లను అధికారులు పరిశీలించి, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో భద్రతా చర్యల అమలుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## పరిసరాలను శుభ్రంగా ఉంచి డెంగ్యూ, మలేరియాను తరిమికొట్టాలి

### - జగదేవ్‌పూర్ మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి



**మీడియా టుడే, ఆగస్టు 7, జగదేవ్‌పూర్:**

జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. వర్షాకాలంలో ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కొబ్బరి చిప్పలు, కుండలు, ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు వంటి వస్తువుల్లో నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.
అనంతరం తిమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై ఆరా తీశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు, తీగుల్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, గ్రామ కార్యదర్శి బాను, హెచ్ఈఓ మల్లికార్జున్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు ఉమారాణి, విజయదుర్గ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రరాష్ట్రప్రభుత్వాలుఅవలంబిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలకుప్రజలేగుణపాఠంచెబుతారు

### ధరలపెరుగుదల,నిరుద్యోగంపై కేంద్రప్రభుత్వంపైతీవ్రవిమర్శలు

### నేలకొండపల్లిలో కొనసాగిన ప్రజాచైతన్యయాత్ర

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు



**నేలకొండపల్లి ఆగస్టు 7 మీడియా టుడే ప్రతినిధి**

ప్రజా వ్యతిరేక,కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, లేకుంటే ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో ప్రారంభమైన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర భైరవునిపల్లి, అజేయ తండా మీదుగా మండల కేంద్రానికి చేరుకుని ముతాపురం వద్ద ముగిసింది. యాత్రకు గ్రామాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు విశేషంగా హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆరోపించారు.యాత్ర సందర్భంగా గ్రామాల్లో ప్రజలను కలిసి ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలపై వారి సమస్యలను సీపీఐ నాయకులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని,లేనిపక్షంలోప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ప్రజావ్యతిరేక ధానాలను ఉపసంహరించుకోవడంతోపాటుధరలనియంత్రణ, ఉద్యోగాల కల్పన, రైతు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రబాబు, సిద్దినేని కర్ణకుమార్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు, బాగంనరసింహారావు, నేలకొండపల్లి మండల మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శులు బాలిన కృష్ణంరాజు, చిర్ర ప్రసాద్, కాశబోయిన అయోధ్య,రావెళ్ళ కృష్ణ, తేజావత్ రూప్లా ఏఐవైఎఫ్ నాయకులు ఆలేటి ఉమామహేష్,పెద్దపాక నాగరాజు,గోపి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి పరమత సహనాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### రూ.25 లక్షల సొంత నిధులతో చోటి మసీదు భవన నిర్మాణానికి అండ..



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 7 :**

పరమత సహనం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంజి రోడ్డు లో గల చోటి మసీదు ప్రార్థన స్థలానికి చెందిన స్థలంలో 25 లక్షల రూపాయల సొంత నిధులతో భవనాన్ని నిర్మించి మసీదు నిర్వాహకులకు అందించారు.. ఈ మేరకు శుక్రవారం మత పెద్దల సమక్షంలో భవనాన్ని ఆయన . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోటి మసీదు ఆర్థిక అవసరాలు తీర్చడంలో నూతన భవనం సహాయకారిగా ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అన్ని మతాలు శాంతి, ప్రేమ, మానవత్వాన్నే బోధిస్తాయని అన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనోభావాలను గౌరవించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో జీవించే వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందించడంలో భాగంగా నేటి వరకు సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు, 100కు పైగా మసీదులు, 20 కి పైగా చర్చిలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, మొయిజుర్ రెహ్మాన్, ఇక్బాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ గంట నాగమణి



**కోదాడ, ఆగస్టు 07 (మీడియా టుడే)**

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో శుక్రవారం "×త్వత్ఝమ్ఱశీఅ శీట +ఱతీశ్రీ <బంవత్ం ఎఠ్ష =శీశ్రీవ వీశీవత్శ్రీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గంట నాగమణి సివిల్ సర్జన్, ప్రభుత్వ వైద్యురాలు, విద్యార్థినులతో ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.డాక్టర్ గంట నాగమణి మాట్లాడుతూ, నేటి బాలికలే రేపటి తల్లులు కాబట్టి ప్రతి విద్యార్థిని తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు, వీలైనంత వరకు చక్కెర, ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేసి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపా ాధ్యాయురాలు సుశీలాబాయి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

### కనకదుర్గ, రేణుక ఎల్లమ్మ,నల్లపోచమ్మ కల్యాణ మహోత్సవంలో

# పాల్గొన్న మాజీశాసనభ్‌లు.కిచ్చెన్న లక్ష్మారెడ్డి

### డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 7**

మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్--జై శ్రీరామ్ నగర్ కాలనీలో కనకదుర్గ, రేణుక ఎల్లమ్మ,నల్లపోచమ్మ అమ్మవార్ల కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీశాసనభ్ లు.కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై.అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వరుమట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కల్యాణ మహోత్సవంలో జవహర్ నగర డివిజన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్,చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ స్థానిక.ప్రజలు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి ఉదయ్ కిరణ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 07/మీడియా టుడే:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పోలీసు స్టేషన్ కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా వచ్చిన జి ఉదయ్ కిరణ్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగ కుమార్, వారితోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,విఆర్ కాలేజ్ అధ్యాపకులు కుంతావత్ కమలాకర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

### పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు తొర్ర విష్ణు ఆధ్వర్యంలో

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు07/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యక్షులు తొర్ర విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జి ఎస్ టి ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు . కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత భరోసా పెన్షన్లు , అంత్యోదయ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు , చేనేత కళాకారులకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్ , ఎలగందుల శ్రీనివాస్ , ఎలగందుల మహేష్ , నోముల యాదగిరి , పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయం



**మెదక్ మీడియా టుడే ఆగస్టు 7:**
మెదక్ జిల్లా,శంకరంపేట్ (ఆర్) మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొంగరి సత్యం, సంజీవుల తండ్రి కొంగరి పెద్ద నరసయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమె, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల ద్వారా కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, నరేష్, రాజు, దుర్గయ్య, శ్రీనివాస్, భిక్షపతి, అనిల్, మహేష్, సతీష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలను నాయకులుగా చేసేందుకు పుట్టిన పార్టీ జనసేన

**-8వ తేదీన జనసేన పార్టీ రెండు జిల్లాల సన్నాహక సమావేశం**

**జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాసరావు...**



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 07...**
జనసేన పార్టీ కార్యకర్తలను నాయకులుగా చేసేందుకే పుట్టిన పార్టీ అని వెల్లడించారు. జనసేన పార్టీ నిజామాబాద్, జహీరాబాద్ జిల్లాల సన్నహాకా సమావేశం ఈనెల 8వ తేదీ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుగుణ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రానున్న రోజులలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కేంద్రంలో గాని,రాష్ట్రంలో గాని కీలకంగా మారబోతున్నారన్నారు.8వ తేదీన నిర్వహించబోయే సన్నాహక సమావేశానికి రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ విచ్చేస్తున్నారని కార్యకర్తలు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన రాష్ట్ర అబ్జర్వర్ శర్మ, మీడియా ఇన్చార్జ్ దుంపటి శ్రీనివాస్, జిల్లా నాయకుడు గుండా సంతోష్, కోరుట్ల నాయకులు అజయ్,ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు రమేష్ బాసవేణి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ అభివృద్ధే ధ్యేయం



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 07.**
సూర్యాపేట పట్టణ అభివృద్ధే ధ్యేయం గా పనిచేస్తామని వెనుకబడిన వార్డులపై దృష్టి పెట్టి సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. జిల్లా కేంద్రంలోని 25 వ వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ వార్డులోని ముత్యాలమ్మ గుడి సమీపంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధుల ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ డ్రైన్ కల్వర్టుల నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ కలిసి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈనెల 15 లోపు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. సమగ్ర నివేదిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా దారిద్య రేఖ దిగువన ఉన్న పేదలకు ఒక కోటి 5 లక్షల రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం త్వరలో శ్రీకారం చుడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, కొణతం రాజేష్ రెడ్డి, పాలగాని మాధవి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, మాజీ కౌన్సిలర్ వల్దాసు దేవేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, పడిదల రవి, యాట వెంకన్న, ఖమ్మంపాటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్

**ఆలేరు ఆర్సీ,ఆగస్టు07/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామ పంచాయతీ వద్ద గురువారం రోజు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ సింగారం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అనునిత్యం పరితపించి, మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని , ఎలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా నిలిచిన మహనీయుడని కొనియాడారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు , పెద్దలు అమరవీరులైనారు, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను.ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను ముందుకు తీసుక పోవాలని, తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరుతున్నాను .ఇదే మనం సార్ కు ఇచ్చే నిజమైన నివాళు లని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త పురుషోత్తం, గ్రామ పెద్దలు నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# సబ్కా మాలిక్ ఏక్

## మనుషులంతా ఒక్కటే- కులం లేదు మతం లేదు



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
పట్టణంలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన సబ్కా మాలిక్ ఏక్ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొన్ని ఆధ్యాత్మిక సూచనలు చేశారు. సృష్టి ఆది మొదలు జీవరాశి ఆదివాసులు మనుషులు వచ్చారు. తర్వాత పండితులు వచ్చారు. అంటరానితనం తెచ్చారు. కులాలు వచ్చాయి, తర్వాత మతాలు వచ్చాయి, పండితులైన పామరులైన ఎదుటివారిని గౌరవించండి. మీ గౌరవాన్ని నిలుపుకోండి భూమి ఆకాశం గాలి నీరు రాత్రి పగలు పాపము పుణ్యము అందరికీ ఒకటే అని జీవులందరికీ దేవుడు ఒక్కడే అని తెలిపారు. మన సనాత ధర్మంలో పంచభూతాలను గ్రహాలను జీవకోటిని ప్రాణికోటిని గౌరవిస్తారు పూజిస్తారు ప్రతి జీవిలో దేవుడు ఉన్నాడని భావిస్తారు. దేవుడు ఎక్కడో లేడు మంచి మనసున్న వారు దేవునితో సమానం జీవులందరికీ జీవించడానికి కోటి విద్యలు కూటి కొరకే అని దేవుడు ఒక్కొక్కరికి ఒక పని ఇచ్చారు అందరూ సమానమే పండితులు వారి జీవన ఉపాధికై మానవులకు పాములకు ధర్మాన్ని బోధించి దైవాన్ని పూజించమని ఎదుటివారికి మంచి చేస్తే మనకు మంచి జరుగుతుంది అని ఏ విత్తనం నాటితే అదే చెట్టు మొలిచినట్లు నువ్వు చేసే పనిని బట్టి ఫలితాలు ఉంటాయని తెలిపారు. కొన్ని కుటుంబాలలో అన్నదమ్ముల మధ్య ఐక్యత లేక విడిపోతారు అదేవిధంగా మన సనాతన ధర్మంలోని కొందరు పండితులు కొన్ని కులాల వారిని అంటరాని వారిగా చూడడం వల్ల వారు మానసికంగా బాధలు భరించలేక తట్టుకోలేక కొందరు కొత్త మతాలను సృష్టించుకుని ముస్లింలుగా క్రైస్తవులుగా పేర్లు పెట్టుకుని మా మతం గొప్ప అని సమర్థించుకుంటూ వచ్చారు. తెలివైన జ్ఞానం ఉన్నవారు ఎవరిని చిన్నవారు పెద్దవారు అని భేదం చేయరు. నిజమైన జ్ఞానం అంటే అందరిలో ఒకే ఆత్మ ఉంది అని తెలుసుకొని అందరిని సమంగా చూడటం అని జాతి స్థాయి రూపం ఉద్యోగం ఇవేవీ ముఖ్యం కాదు అని మనిషిని విలువ అతని ఆత్మలో ఉంటుందని తెలియజేశారు. అందరినీ సమంగా చూడటం అదే నిజమైన జ్ఞానం అది మన జీవితాన్ని పవిత్రం చేస్తుంది. అందరిలో దేవుడిని చూడండి. ప్రేమతో మెలగండి. గౌరవంగా వ్యవహరించండి. భేదం లేకుండా మెలగండి. శాంతి సంతోషంతో జీవించండి. ఎలాంటి కులమత బేధం లేకుండా మానవులంతా ఒకటే అని స్త్రీ పురుషులు అందరూ సమానమే భావించాలని ఉద్బోధించారు. ఇప్పటికీ సనాతన ధర్మంలో కొందరు పండితులు కొందరిని అంటరాని వారిగా చూస్తున్నారు అది వారి కర్మ మానవత్వం లేని మతం మతమే కాదు.ఈ కార్యక్రమంలో సబ్కా మాలిక్ ఏక్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సబ్కా సురేందర్, అధ్యక్షులు ఎండి సజ్జాద్ ఉపాధ్యక్షులు సాయిబాబా కార్యదర్శి ఎండి ఖాదర్ బాషా సహాయ కార్యదర్శి జి నగేష్ కుమార్ కోశాధికారి బి ప్రకాష్ మరియు సలహాదారులు ఎండి బాబా పాల్గొన్నారు.

## కుచారంలో 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ కెమెరాలు ప్రారంభం

**నేరాల నియంత్రణకు సాంకేతికత కీలకం: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7**
నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. ఐటీసీ కంపెనీ సహకారంతో కుచారం గ్రామం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్) కెమెరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కుచారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, "ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం" అని పేర్కొన్నారు. గ్రామంలోకి వచ్చే, వెళ్లే వాహనాల రాకపోకలపై నిరంతర నిఘా ఉంచేందుకు ఈ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడం, దర్యాప్తుకు అవసరమైన కీలక ఆధారాలను సేకరించడంలో సీసీ కెమెరాల దృశ్యాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు నేరాలను ముందుగానే అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించ చడంలో కూడా ఇవి కీలకమని పేర్కొన్నారు.ఏఎన్‌పీఆర్ కెమెరాల ద్వారా వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, నేరాలకు సంబంధించిన అనుమానాస్పద వాహనాలను గుర్తించడంలో పోలీసులకు సాంకేతిక సహకారం లభిస్తుందని వివరించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించిన ఎస్పీ, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే 1908 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని, గుర్తుతెలియని లింకులను తెరవవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ప్రజల భద్రత కోసం మరిన్ని ప్రాంతాల్లో సీసీ



కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు, సంస్థలు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కుచారం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఐటీసీ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఐటీసీ మేనేజర్ ఆనంద్, స్థానికులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న జిల్లాకు ముఖ్యమంత్రి రాక

**అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి- రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీ రాజ్ హామ్ రోడ్ల పనులకు ఇక్కడి నుండే శ్రీకారం.**

**నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం. -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా ఆగష్టు07(మీడియా టుడే)**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 16న ములుగు జిల్లాలో పర్యటించనున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీ రాజ్ హమ్ రోడ్ల పనుల కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఇక్కడి నుండే శ్రీకారం చుట్ట నున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్దనసరి అనసూయ సీతక్క అన్నారు.జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా మంత్రి సీతక్క శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవురావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా లతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి హైదరాబాదు నుండి నేరుగా మేడారం చేరుకొని వన దేవతలను దర్శించుకొని, అనంతరం ములుగు చేరుకొని పైలాన్ ప్రారంభించడమే కాకుండా ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులో ఏడు కోట్ల రూపాయలతో నిర్మించిన ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని వర్చువల్, నూతన కలెక్టరేట్ సముదాయ భవనాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. జిల్లా లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనుల వివరాల జాబితాను అన్ని శాఖల అధికారులు ఈ నెల 10వ తేదీ వరకు సిద్ధం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఈ నెల 12న వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. మేడారం పరిసర ప్రాంతాల్లో రహదారులు ఆక్రమించిన వ్యాపారాలు చేస్తున్న వారికి జరిమానా విధించాలని, వ్యాపారాలు ఏర్పాటు చేయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆర్డీఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, ఎస్ డి సి ప్రతాప్, డిప్యూటీ ట్రేని కలెక్టర్ కుషిల్ వంశీ, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతో రైతులకు అదనపు ఆదాయం

**పంటలతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకం**

**ఉద్యాన పంటలతో ఆదాయ వనరుల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన**

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు07/మీడియా టుడే:**
వర్షాధార ప్రాంతాల్లో వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతం, సాగునీటి కొరత వంటి సమస్యలను అధిగమించి రైతులు స్థిరమైన ఆదాయం పొందేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఎంతో ఉపయోగకరమని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు.వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో శుక్రవారం రోజు పల్లెపహడ్ రైతు వేదికలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాధార ప్రాంతాల్లో సమీకృత వ్యవసాయ విధానాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆత్మ డిపిడి బి.దేవ్ సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రంలో కేవలం ఒక పంటపై ఆధారపడకుండా, రైతు భూమి, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవకాశాలకు అనుగుణంగా పంటల సాగుతో పాటు పశుపోషణ,గొర్రెలు -- మేకల పెంపకం, కోళ్ల పెంపకం, ఉద్యాన పంటలు, కూరగాయలు, పశుగ్రాస పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలను సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త శ్రీలత మాట్లాడుతూ వర్షాధార ప్రాంతాల్లో ఒకే పంటపై ఆధారపడితే వర్షాభావం లేదా పంట నష్టం సంభవించినప్పుడు రైతు ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతుందని, సమీకృత వ్యవసాయ విధానంలో ఒక విభాగంలో నష్టం వచ్చినా ఇతర విభాగాల ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పంటలు--పశుపోషణ పరస్పర అనుసంధానం సమీకృత వ్యవసాయంలో పంటల అవశేషాలను పశువులకు పశుగ్రాసంగా వినియోగించుకోవచ్చని, పశువుల నుంచి లభించే పేడ, మూత్రాన్ని కంపోస్టు, జీవ ఎరువుల తయారీలో ఉపయోగించి తిరిగి పొలాల్లో వినియోగించడం ద్వారా బయటి నుంచి కొనుగోలు చేసే ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎడిఎ నిర్మలా మాట్లాడుతూ పొలాల గట్లపై పండ్ల మొక్కలు, కూరగాయలు, పశుగ్రాస పంటలు, అనువైన చెట్లను పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడంతో పాటు భూమి సంరక్షణ, జీవ వైవిధ్యం పెంపొందించుకోవచ్చని వివరించారు. అదే విదంగా ఆత్మ చైర్మెన్ సుధాకర్ మాట్లాడుతూ వర్షాధార భూముల్లో పంటల వైవిధ్యీకరణ వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లో రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతను బట్టి కంది, పెసర, మినుము, జొన్న, మొక్కజొన్న, నువ్వులు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్



డైరెక్టర్ బి. దేవ్ సింగ్, ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు కె. నిర్మలా, ఆత్మ చైర్మన్ సుధాకర్, డాట్ సెంటర్ శాస్త్రవేత్త శ్రీలత, మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, ఉపసర్పంచ్ బత్తిని నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ. వేణు, ఎం. అశోక్ కుమార్, బి. రాజశేఖర్, కె. క్రాంతి కుమార్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొగ్గాలవర్క్ షెడ్ కి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందచేసిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గం



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు07/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు , చేనేత కళాకారులు యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం పల్లెర్ల చేనేత సహకార సంఘ భవనంలో మొగ్గాల వర్క్ షేడ్ నిర్మాణానికి వర్క్ షేడ్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులకు,చేనేత కళాకారులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . మొగ్గాల వర్క్ షేడ్ కి నిధులు మంజూరు చేస్తానని పల్లెర్ల చేనేత సహకార సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు . చేనేత సంక్షేమం కోసం ప్రజా పాలన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ డైరెక్టర్ గుర్రం వాసుదేవ్ , సాయిని వెంకటేష్ , గుర్రం నారాయణ , ఏలూరి సిద్దిరాములు , ఏలూరి లక్ష్మయ్య , పొడుగు సత్యనారాయణ , గుర్రం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**దోపిడి రైత సమాజం కోసం, కష్టజీవుల హక్కులకోసం పోరాడిన ప్రజానాయకుడు రాసాల వెంకటేశం**

**సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు/మీడియా టుడే:**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సమావేశంలో కొనసాగుతున్న దోపిడి పోవాలని ఎర్రజెండా రాజ్యం రావాలని, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ ఆశయ సాధనలో కామ్రేడ్స్ అందరూ కృషి చేయాలని కోరారు. గురువారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కామ్రేడ్ రాసాల వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నిర్మించిన స్మారక స్తూపాన్ని సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ , కుటుంబ సభ్యులకు కలిసి జాన్ వెస్లీ ఆవిష్కరించిన అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకత్వం వహించిన పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్రమోడీ ఒక నియంతలాగా, నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా ఉన్నారని విమర్శించారు. నీట్ పరీక్షలో జరిగిన తప్పులపైన చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న విద్యార్థులు, యువకులపైన నిర్బంధం కొనసాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ అనిచివేతకు గురి చేస్తూ విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందుల గురి చేస్తున్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ శక్తుల అకూల విధానాలకు వ్యతిరేకం , లేబర్ కోడ్లను, విబీజి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేయాలని, విద్యుత్ , విత్తన, జాతీయ ఆహార భద్రత చట్టాల సవరణలను విరమించుకోవాలని డిమాండ్ల సాధన కోసం ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజురోజుకు విద్య, వైద్యం వ్యాపారంగా మారుస్తూ పేదలను విద్య , వైద్యానికి దూరం చేస్తున్నారని విమర్శించారు. ఎందుకు ఉచిత విద్య, వైద్యం ఇవ్వడం లేదో సమాధానం చెప్పాల్సిన డిమాండ్ చేశారు. ఇంకా పేదలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సీపీఎం కేంద్ర సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ ఇక్కడికి వచ్చినటువంటి అశేషమైన జనాన్ని చూస్తుంటే రాసాలం వెంకటేశం ప్రజల కోసం ఏ స్థాయిలో పనిచేసిన అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందనే అన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా నాయకత్వంలో పరిపాలన కొనసాగిస్తున్న అనేక చిన్న దేశాలు, ప్రపంచంలో అతిపెద్ద దేశంలో కూడా ప్రజలకు అన్ని రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, ఉండడానికి ఇల్లు, దున్నుకొని జీవించడానికి భూమి, కనీస సౌకర్యాలు కూడా పెద్ద ఎత్తున ఆ దేశంలో ప్రభుత్వ రంగంలో అందిస్తున్నారని తెలిపారు. కానీ ప్రపంచంలో రెండో దేశం ఉన్న మనదేశంలో దోపిడి తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కార్పొరేట్ శక్తులకు అనుకూలం తప్ప పేదల సంక్షేమం మాత్రం ఈ ప్రభుత్వాలకు పాలకులకు పట్టడం లేదని విమర్శించారు. ఈ సమాజంలో కొనసాగుతున్న దోపిడి పోవాలన్న, హక్కులు పరిష్కారం కావాలన్నా ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని ప్రజలందరూ కూడా రానున్న కాలంలో ఎర్రజెండాను ఆదరించాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటేశం బస్వాపురం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతుల పక్షాన, ముంపుకు గురైన వివిధ గ్రామాల ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాడాడని తెలిపారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, గిట్టుబాటు ధర కోసం, మార్కెట్ సౌకర్యం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. గ్రామ సర్పంచిగా రామా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. వారి స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా పోరాటాలను ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, వెంకటేష్ కుమారుడు శ్రీకాంత్ పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కుటుంబ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ రాసాల నిర్మల, శ్రీశైలం, గ్రామ సర్పంచ్ బిక్షపతి, గడ్డం వెంకటేష్ , మాయ కృష్ణ , అన్నంపట్ల కృష్ణ, మధ్యపురం బాల్ నరసింహ, బాబు, చంద్రయ్య, విష్ణు, దేవేందర్, కృష్ణ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాటి " వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట " చరిత్రను పల్లె సుద్దులను, కళారూపాలను ప్రదర్శించినారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగష్టు 10న జైల్ భరో జయప్రదం చేయాలి

**కార్మిక, రైతు, వ్యవసాయం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాలను ఎండగట్టాలి**

**సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు07/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద శుక్రవారం వారం రోజున జైల్ బరో కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం స్వాతంత్ర రాకముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, దేశంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలంగా వారికి లాభాలు చేకూర్చడం కోసమే లేబర్ కోడ్స్ ను బీజేపీ తెచ్చింది.కార్మికులకు కనీస వేతనం నిర్ణయం చేయలేదు. పని భద్రతలేదు,పని గంటలను పెంచింది. ఈపిఎఫ్, ఈఎస్ఐ ను ప్రైవేట్ ఇన్సూరెన్స్ వాళ్లకు అప్పచెప్పుతుంది. కార్మికుల మేడలకు లేబర్ కోడ్స్ ఉరితాళ్లుగా మారుస్తుంది.కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం అమెరికా బ్రిటన్, న్యూజిలాండ్ లతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకుంది. భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాలు నుండి దిగుమతులను ప్రోత్సహించడంతో జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాళా తీస్తున్నారు.గత డిసెంబర్లో పత్తిపై ఉన్న 11 శాతం సుంకం తగ్గించి 40 లక్షల బేళ్ల పత్తిని అదనంగా దిగుమతి చేసుకోవడంతో దేశంలో పత్తి ధరలు పడిపోయాయి. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం-2005" రూపొందింది. దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సం॥లో 100 రోజుల పని కల్పించాలి. ప్రస్తుతం రోజుకు రూ.308/-లు చెల్లిస్తున్నారు. మొత్తం వ్యయంలో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్రాలు భరించాలి. ఈ పథకానికి ఏటా 2.6 లక్షల కోట్లు పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసింది. మహాత్మాగాంధీ పేరు తొలగించి "వికసిత్ భారత్ గ్రామ్ జి" పేరు (విబిజి రామ్ జి)గా మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10 శాతం నుండి 40 శాతం నిధులను భరించాలని నిర్ణయించింది. సమైక్య పోరాటం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి.గత పార్లమెంట్ సమావేశాల్లో "2025 విద్యుత్ సవరణ బిల్లు" ఆమోదించడం జరిగింది. ఈ చట్ట ప్రకారం ఇక నుండి విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ బాధ్యతలు కేంద్రం చూస్తుంది. స్మార్ట్ మీటర్లు పెట్టి టారిఫ్ ముందుగానే వసూలు చేస్తారు. ఉచిత విద్యుత్ రద్దు చేస్తారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా విద్యుత్తు ప్రైవేటీకరించం, మోటర్లకు మీటర్ బిగించం అని చెబుతున్నప్పటికీ, ఈ సంక్షోభం నుండి బయట పడేందుకు భవిష్యత్తులో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టడం లేదా చార్జీలు పెట్టడం (పెంచడం) వంటి నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉన్నది. ఈ ప్రక్రియ క్రమేపి విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మార్గం సుగమం చేస్తుంది. దీనిని నిలువరించేందుకు ప్రజలు ఆందోళనలోకి రావాలి.దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 10న జరుగు జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు – రైతు – వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్య సంఘాల కార్మికులకు పిలుపునిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సీఐటీయు భువనగిరి పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య, భవనిర్మాణ కార్మికులు నాయకులు కత్తెర పోయిన శంకర్, చంద్రశేఖర్, సైదులు, గుగ్గుల కృష్ణ, హైమద్, లక్ష్మీనారాయణ, ప్రకాష్, సోములు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలకు కేరాఫ్ బీర్ల ఐలయ్య..!

**100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తానన్న హామీ ఏమైంది?**

**బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదనడం హాస్యాస్పదం:**

**మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు 07/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం "అబద్ధాలకు కేరాఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య" అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆలేరును 100 రోజుల్లో రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. ఆ హామీ ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆలేరులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టేలా మాట్లాడటం సరికాదన్నారు. "100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇచ్చారు.. ఇప్పటికి 100 రోజులు కాలేదా?" అని బీర్ల ఐలయ్యను ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రోడ్లు, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు మరచిపోలేదన్నారు. అయితే గత ప్రభుత్వం హయాంలో ఆలేరులో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆమె ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ముఖ్యంగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. "ప్రజలు హామీలను నమ్మి ఓట్లు వేశారు. ఇప్పుడు ఆ హామీల అమలుకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. గత ప్రభుత్వాన్ని నిందించడం మానేసి, ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలి" అని సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. కళ్ళు లేని కబోధులకు అభివృద్ధి కనపడదని హెద్దేవా చేశారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్లు బీధని కళ్యాణి మధు, పాకాల మోనీక హరీష్, టంగుటూరు సర్పంచ్ జుకంటి అనిల్, కోలనుపాక సర్పంచ్ బేధర బోయిన యకమ్మ,నాయకులు జల్లి నర్సిహులు, బింగి రవి, పంతం కృష్ణ, కుందే సంపత్, వెంకటేష్, పరిదే సంపత్ ఉన్నారు.

## విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**విద్యార్థి దశ ఎంతో కీలకమైనది చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ -ధూమపానం జీవితాన్ని దుర్గతిపాలు చేస్తుంది**

**బ్రహ్మకుమారీస్ భువనగిరి ఇంచార్జ్ చంద్రావతి-విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు**



**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 07/మీడియా టుడే:**
సరదా కోసం కాల్చే మూడు అంగుళాల సిగరెట్టు ఆరడుగుల మానవ జీవితాన్ని దుర్గతిపాలు చేస్తుందని బ్రహ్మకుమారీస్ భువనగిరి ఇంచార్జ్ చంద్రావతి అన్నారు. సెంట్రల్ సోషల్ అవేర్నెస్ అండ్ హోమ్ మినిస్ట్రీ – ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషాముక్త్ భారత్ అభియాన్ – 10 కోట్ల ప్రతిజ్ఞల కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సరదాల కోసం అలవాటు చేసుకునే సిగరెట్, గుట్కా, తంబాకు, పాన్ పరాగ్, తదితర దురలవాట్లు వారి జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపిస్తాయని తెలిపారు. కొద్దిపాటి నశా కోసం వాటిని సేవిస్తే మౌత్ క్యాన్సర్, లంగ్స్ క్యాన్సర్, హృదయ రోగాలు, ఊపిరితిత్తుల రోగాలు తదితర వ్యాధుల బారిన పడి జీవితాలను మధ్యలోనే ముగించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ వయసులోనే యువత చెడు మార్గం వైపు పయనించే అవకాశం ఉందని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు దర్గాయి జహంగీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ విద్యతోపాటు ఉత్తమ గుణాలను, నైతిక విలువలను పెంపొందించుకున్నప్పుడే అన్ని రంగాలలో రాణించగలుగుతారని తెలిపారు. మంచి ప్రవర్తన ద్వారానే మంచి సమాజం, మంచి దేశం తయారవుతుందని తెలిపారు. ముంచే స్నేహితులను కాకుండా మంచి స్నేహితులను ఎంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల సమాజం పట్ల దేశం పట్ల బాధ్యత కలిగి ఉండాలని కోరారు. పొగాకు, గంజాయి, మద్యపానం, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సరదాగా చంపేసే విషమని హెచ్చరించారు. సంస్థ సభ్యులు బ్రహ్మచారి జీవితంలో ఎప్పుడు ఎలాంటి మత్తు పదార్థాలను స్వీకరించబోమని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బికె ప్రేమలత, బికె కిరణ్, విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ బర్ల బిక్షం, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహా, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎంఆర్పీఎస్ నాయకులు

**మానవ హక్కుల కోసం పోరాడిన మహానేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు07/మీడియా టుడే:**
మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానేత, ఆరోగ్యశ్రీ పథకానికి స్ఫూర్తిదాత అయిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగని ఎంఆర్పీఎస్--ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ పేర్కొన్నారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రం లోని మహనీయ డా,, బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముస్లిం మహిళ తన కుమార్తె గుండె జబ్బుతో బాధపడుతూ వైద్యానికి లక్షల రూపాయలు అవసరమవుతున్నాయని పద్మశ్రీ మందకృష్ణ మాదిగని ఆశ్రయించిందని తెలిపారు. ఆమె బాధను తెలుసుకున్న మందకృష్ణ మాదిగ ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, పేదలకు ఉచిత వైద్యం అందించాలంటూ నిరంతర పోరాటం చేశారని పేర్కొన్నారు. 2004లో వేలాది గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నపిల్లలతో హైదరాబాద్‌లో చేపట్టిన ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ విషయాన్ని ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించారని గుర్తుచేశారు.ఎంఆర్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల రిజర్వేషన్‌ల కోసమే కాకుండా సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కూడా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయించడం, తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్ కోటా పెంపు, మహిళలపై అత్యాచారాల నిరోధానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాల్లో కూడా ఎంఆర్పీఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఎక్కడ పేదలకు అన్యాయం జరిగినా ఎంఆర్పీఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్--ఎంఎస్పీ నాయకులు ఆలేరు నియోజకవర్గం ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల ఇంచార్జీ కందుల నర్సింగ్ రావు మాదిగ,పట్టణ ఇంచార్జీ పుల్లూరి రవి మాదిగ,సీనియర్ నాయకులు పాకాల హరీష్ మాదిగ,సుంచు ప్రేమ్ మాదిగ,బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ,గ్యార భిక్షపతి మాదిగ,కంతి ఉమేష్ మాదిగ, గ్యాదపాక రాజు మాదిగ,కంతి బన్నీ మాదిగ,కంతి భాను మాదిగ,పుట్టల సాగర్ మాదిగ,గ్యార సిద్దులు మాదిగ, కందుల కుమార్ మాదిగ, పంగ దశరథ మాదిగ, సైదాపురం రవి మాదిగ, కేశవులు మాదిగ, కళ్లెం రవి మాదిగ, సూర్యనారాయణ మాదిగ, ఎల్లయ్య మాదిగ,రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు

### సర్పంచ్ రవళి రాణా ప్రతాప్




**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 07/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం సర్పంచ్ ఒగ్గ రవళి రాణాప్రతాప్ శుక్రవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ ఏ ఆధారాలు లేకుండా మాపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 122లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతుంటే గొంగిడి రాజశేఖర్రెడ్డి అనే వ్యక్తి వాటిని తొలగించారని తెలిపారు. వంగపల్లి గ్రామాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, అంతేకాకుండా గొంగిడి రాజశేఖర్రెడ్డిని రూ.30 లక్షలు మేము డిమాండ్ చేసినట్టు ప్రచారం చేస్తున్నారని, డబ్బులు డిమాండ్ చేసినట్టు ఆధారాలుంటే చూపించాలని, మేము దేనికైనా సిద్ధమేనన్నారు. ఈ విషయంపై ఇప్పటికే యాదగిరిగుట్ట సీఐకి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## మెదక్ పట్టణం సహా నాలుగు మండలాల్లో నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దశలవారీగా నిలిపివేత

మెదక్ మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 8: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు మరమ్మతు పనులు చేపడుతున్న నేపథ్యంలో మెదక్ పట్టణంతో పాటు మెదక్ మండలం, హవేళి ఘన్‌పూర్, చిన్న శంకరంపేట మండలాల్లో శనివారం (ఆగస్టు 8) మరియు ఆదివారం (ఆగస్టు 9) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈ తెలిపారు.32 కేవీ, 33 కేవీ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్ స్తంభాల నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ కటింగ్)తో పాటు ఇతర విద్యుత్ సంబంధిత నిర్వహణ పనులు చేపట్టనున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దశలవారీగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.విద్యుత్ తీగల మరమ్మతులు, సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు సురక్షితంగా చేపట్టేందుకు ఈ చర్యలు అవసరమని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈతో పాటు మెదక్ పట్టణం, మెదక్ మండలం, చిన్న శంకరంపేట మండలాల ఏఈలు విజ్ఞప్తి చేశారు.

## ఆగస్టు 10న జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సీఐటీయూ



**మీడియా టుడే: బోధన్, (ఆగస్టు 7): నిజామాబాద్ జిల్లా:**
ఆగస్టు 10న నిర్వహించే "జైలు బరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ వ్యయాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న జైలు బరో కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా, మున్సిపల్, పంచాయతీ, ఆటో, హమాలీ, భవన నిర్మాణ, ప్రైవేట్ పాఠశాలలు, షాపు కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జంగం గంగాధర్, గోవింద్ సాగర్, పత్రి ఎల్లయ్య, కాడి సాయిలు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

## లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి సేవలో అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ (ఆగష్టు 07 న్యూస్**



ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా లాల్‌దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారిని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలే భవ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బంగారు బోనం ఊరేగింపులో శ్రీరాములు పాల్గొన్నారు.అనంతరం బీజేపీ నాయకులు పున్నా వెంకటరమణ ఆహ్వానం మేరకు శ్రీ నల్లపోచమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డితో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దర్ ఆశయాలు భావితరాలకు దిక్సూచి

### డాక్టర్ గుమ్మడి వెన్నెల- గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని విజ్ఞప్తి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:**
ప్రజాకవి గద్దర్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల అన్నారు.
గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న గద్దర్ విగ్రహ స్థలం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌లను డాక్టర్ గుమ్మడి వెన్నెల శాలువాతో సన్మానించి అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, పేదలు, బడుగు బలహీన వర్గాలు, అణగారిన ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు గద్దర్ అని కొనియాడారు. తన ఆట, పాటలతో దోపిడీ వ్యవస్థను ప్రశ్నించి ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజా గాయకుడిగా, తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన వ్యక్తిగా ఆయన చిరస్థాయిగా నిలిచారన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం గద్దర్ చూపిన మార్గాన్ని భావితరాలు కొనసాగించాలని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ఆయన జన్మించిన మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ కోశాధికారి చెవిటి అశోక్, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు బాలేశ్వర్‌రావు, శంకర్ దయాళ్ చారి, బొందుగుల నాగరాజు, ఫారుక్ హుస్సేన్, చల్ల రాహుల్, మున్సిపల్ కౌన్సిలర్లు గంట సంపత్, జుబేర్, అస్తరు గల్లా బాల్‌రాజు, మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, ఆకుల పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, బీఎస్పీ నాయకులు, దళిత ప్రజా సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగుతో తక్కువ పెట్టుబడిలో అధిక ఆదాయం సాధ్యం

### పంటల వైవిధ్యీకరణతో వాతావరణ మార్పుల సవాళ్లను అధిగమించవచ్చు ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్ సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 7:**
వాతావరణ మార్పులు, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఉద్యాన పంటలు, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టి అదనపు ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ సింగ్ సూచించారు.జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఉద్యాన శాఖ కార్యాలయంలో నిర్వహించిన తేనెటీగల పెంపకం మరియు పుట్టగొడుగుల సాగుపై రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల పంటల దిగుబడులు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణే రైతులకు రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉద్యాన పంటలతో పాటు తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా రైతు కుటుంబాలు స్థిరమైన అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.తేనెటీగల పెంపకం వల్ల తేనె ఉత్పత్తితో పాటు పంటల్లో పరాగసంపర్కం మెరుగై పండ్లు, కూరగాయల దిగుబడులు, నాణ్యత పెరుగుతాయని చెప్పారు. అలాగే పుట్టగొడుగుల సాగు తక్కువ స్థలం, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించే ఉపాధి మార్గమని, గ్రామీణ యువత, మహిళా సంఘాలు, చిన్న, సన్నకారు రైతులకు ఇది ఎంతో అనుకూలమని తెలిపారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సూక్ష్మ సేద్యం, సంరక్షిత సాగు, ఉద్యాన పంటల విస్తరణ వంటి కార్యక్రమాలతో పాటు తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన శిక్షణలు, సాంకేతిక మార్గదర్శకాలు అందించేందుకు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా తేనెటీగల పెంపకం నిపుణురాలు ఇందిరా రెడ్డి ఆధునిక తేనెటీగల నిర్వహణ, తేనె సేకరణ, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించగా, తునికి పాలిటెక్నిక్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేష్ పుట్టగొడుగుల శాస్త్రీయ సాగు, ఉత్పత్తి, మార్కెటింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో రైతులు తేనెటీగల పెంపకం యూనిట్లు, పుట్టగొడుగుల ఉత్పత్తి విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించి నిపుణులతో సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలు తెలుసుకున్న

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 07/మీడియా టుడే:**
యాదగిరిగుట్ట పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాతగుట్ట రోడ్డు, బీసీ కాలనీ, నల్లచెరువు, అంగడి బజార్, బాలికల వసతి గృహం, పెద్దమోరి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విస్తృతంగా పర్యటించారు .జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నల్లచెరువు అభివృద్ధి పనుల పరిశీలన.ముందుగా నల్లచెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు అభివృద్ధి పనుల పురోగతిపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాతగుట్ట రోడ్డు పనుల పరిశీలన..పాతగుట్ట రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న గోడ సమస్య పరిష్కరించి అక్కడ నిర్మించిన సీసీ రోడ్డు పనులను, సమీపంలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం పెద్దమోరి ప్రాంతానికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు.పట్టణంలో డ్రైనేజీ, రహదారులు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన.బీసీ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి అల్పాహారం.అనంతరం బీసీ కాలనీలోని బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అక్కడ విద్యార్థులకు కుర్చీలు, ప్లేట్లు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గత కొద్దిరోజుల క్రితం మంత్రి కొండ సురేఖ విద్యార్థుల కోరిక మేరకు అడగగానే యాదగిరిగుట్ట డిఎస్పీ శ్రీనివాస్ నాయుడు కుర్చీల కోసం సహకరించి విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి చదువు, వసతి, భోజనం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం చేశారు. విద్యార్థుల కోసం స్వయంగా వడ్డించడం ద్వారా వారితో ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అనువైన స్థల పరిశీలన..ఆ తర్వాత యాదగిరిపల్లి, అంగడి బజార్ ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాల కోసం ఎమ్మెల్యే పరిశీలన చేశారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతంలో కార్యాలయం నిర్మించేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని అవసరమైన స్థల సేకరణ చేపట్టి, అనువైన ప్రదేశంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.పాతగుట్టలో ప్రజల సమస్యలపై ఆరా:అనంతరం పాతగుట్ట ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలు తెలియజేసిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.గౌడ్ అన్నలతో ఆత్మీయంగా ఎమ్మెల్యే.. పాతగుట్ట వద్ద ఉన్న కల్లు కాంపౌండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గౌడ్ అన్నలతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి కోరిక మేరకు కల్లును స్వీకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గౌడ్ వృత్తిదారుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు.ఈ మార్నింగ్ వాక్ ద్వారా యాదగిరిగుట్ట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## మిర్యాలగూడ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**మిర్యాలగూడ, ఆగష్టు 7 (మీడియా టుడే):**
మిర్యాలగూడ పట్టణ ఎఫ్ సి ఐ నందు శ్రీ చైతన్య పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సాంప్రదాయ పండగగా వెలువడే బోనాల పండగను విద్యార్థిని విద్యార్థులు చక్కని అలంకరణ వేషధారణ తో అలరిస్తూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి బోనాలు, పోతురాజు, తెలంగాణ జానపద కళారూపాలు, సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ పి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కె.ఉమా, ప్రిన్సిపాల్ పి.రవికుమార్, టీచర్స్ వెంకట్ రెడ్డి, కావ్య, అంజలి, ఝాన్సీ, అరుణ, రిజ్వానా, సాలెహా, నస్రీన్, రాధా, శ్రీదేవి, భారతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత వస్త్రాల వినియోగంతోనే నేతన్నలకు నిజమైన ప్రోత్సాహం: మాకం మల్లేష్ లిఅమీన్పూర్‌లో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు




**మీన్పూర్, ఆగస్టు 7 (మీడియా టుడే):**
అమీన్పూర్ పట్టణ పద్మశాలి సంఘం, అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు మాకం మల్లేష్ నేతృత్వంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి శ్రీ భావనాఋషి పద్మశాలి భవనంలో జరిగిన కార్యక్రమంలో చేనేత రంగ ప్రాధాన్యాన్ని గుర్తు చేస్తూ నేతన్నల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాకం మల్లేష్ మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలోనూ చేనేత పరిశ్రమను కాపాడటం, ప్రోత్సహించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా నేతన్నల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కూడా పరిరక్షించిన వారమవుతామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కళాకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం అర్హులైన ప్రతి నేతన్నకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుంట్ల యెల్లప్ప, ప్రధాన కార్యదర్శి ఆనందపు మహేందర్, అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వనం యాదగిరి, గోనె లింగం, మసుర ఆగమయ్య, భామిని జోగినాథ్, ఉడుత ఆనంద్, పంచల జనార్ధన్, బత్తుల కనకారావు, గోప శ్రీ విష్ణు, పొన్న ప్రభాకర్, నల్ల లింగయ్య, రామనాథం, నాగభూషణం, పట్నం కృష్ణ, సంగు ప్రభాకర్‌తో పాటు పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాటం నరసింహ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన షేక్ చాంద్

**యాదాద్రి భువన రి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 07: రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట ఇటీవల అనారోగ్యంతో కాటం నరసింహ మరణించారు.తన వంతు సహాయం టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,టీ యు ఎఫ్ మైనార్టీ సెల్ కన్వీనర్,హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ వారి కుటుంబాన్ని పరామర్శించి ా కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం అరకింటల్ బియ్యం,రూ 2500/‐ రూపాయలు నగదు అందజేశారు,ప్రభుత్వం కాటం నరసింహ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ,మల్లం సైదులు,కాటం రమేష్, కాటం నిర్మల,మరియు వారి కూతురు మమత తదితరులు పాల్గొన్నారు

## సమస్య మీద పరిష్కారం నాది నిరంతరం ప్రజాసేవ నా లక్ష్యం

**మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు7**
ఏ సమస్య ఉన్న నేరుగా నా దగ్గరికి రండిమీ కష్టసుఖాల్లో నేనెప్పుడూ మీకు అండగా తోడుగా నిలుస్తా. మీకు ఏ కష్టం వచ్చినా మీ తమ్ముడులా మీ అన్నలా మీకు సేవ చేస్తా మీకు ఏ ఇబ్బందులు ఉన్నా, ఏ ఆపద వచ్చినానాకు ఫోన్ చేయండి ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా. కుత్బుల్లాపూర్ ప్రజలు నా జీవితం అంకితం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వారి నివాసంలో కలిసి కాలనీ సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురావడంతో వీధిలైట్లు డ్రైనేజీలు సిసి రోడ్లు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి ప్రజలకు అండగా నిలుస్తూ సమస్యలకు పరిష్కారం.చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ లకు సంబంధించిన కాలనీల సభ్యులు, మహిళలు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేకు ఐదు రెవెన్యూ గ్రామాలు ఎంపిక

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



భూముల రీ సర్వే ఐదు రెవెన్యూ గ్రామాలు ఎంపిక కాగా తాసిల్దార్ ,సర్వే రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఎర్రుపాలెం మండలం లోని భూముల రీ సర్వేకు సంబంధించిన ఐదు రెవిన్యూ గ్రామాలైన గోసవీడు, తాటిగూడెం, రంగాపురం, కేసిరెడ్డి పల్లి,త్రిపురారం ఉన్నాయని,తొలత తాటిగూడెం రెవెన్యూ సరిహద్దులు పరిశీలించి సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ రెవెన్యూలో మొత్తం 48 సర్వే నంబర్లలో657.31 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. ప్రథమంగా ప్రభుత్వ భూములు అటవీ భూములు సర్వే చేసి, అనంతరం రైతుల భూములు సర్వే చేయనున్నట్లు తాసిల్దార్ ఎలిజిబెత్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ వన్ రవికుమార్ ,ఆర్ఐ టూ శిరీష ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి!

## ఆలేరు విద్యుత్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు07/మీడియా టుడే:**
వర్షాలు లేక రైతులు అవస్థలు పడుతుంటే, ప్రభుత్వం ఇష్టానుసారంగా కరెంటు కోతలు చేసి రైతులను మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.రైతులకు వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు విద్యుత్ కార్యాలయం (ఏ.డి. కార్యాలయం) ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన భిక్షపతి, అడివయ్య, బేజాడి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో రైతులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంటలు సాగు చేసేందుకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, సాగునీటి కోసం బోర్లు, మోటార్లపై భారీగా ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఇంత పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో కోతలు విధించడం వల్ల పంటలను కాపాడుకోవడం కష్టంగా మారుతోందన్నారు. ముఖ్యంగా బోర్లు, బావులు, సాగునీటి వనరులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు నిరంతర విద్యుత్ అత్యంత అవసరమని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన పాలకులు, ప్రస్తుతం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని నాయకులు విమర్శించారు. రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతుల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతులు రాత్రింబవళ్లు పొలాల వద్దకు వెళ్లి మోటార్లు ఆన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు తమ కుటుంబాలను, వ్యవసాయ పనులను పక్కన పెట్టి విద్యుత్ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని అన్నారు. రైతులకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా అవసరమైన సమయంలో విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ సరఫరా పేరుతో రైతులపై ఎలాంటి అదనపు భారం మోపకూడదని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటే వాటి మరమ్మతులు, మార్పిడిలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేయాలని అన్నారు. ఈ ధర్నాలో ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, చిరబోయిన రాజయ్య, సహాయ కార్యదర్శి మామిడాల బాలమల్లేష్, తమ్మడి అంజయ్య, కొమురయ్య, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి పద్మ సుదర్శన్, మేకల వెంకటేష్, నరేష్, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూసీతరంగాలు - సింహవాహినిశతకం ఆవిష్కరణ

**సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి,**

**మూసీ పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. వెంకట నరసింహారెడ్డి లు ఆవిష్కరించారు.**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 07:**
మూసీ నది ప్రాశస్త్యము– ఆషాడ బోనాల ఉత్సవాల వైభవ ప్రభావాల ను సమన్వయం చేస్తూ ' మూసి తరంగాలు– సింహవాహిని శతకం' పద్య సంకలనాన్ని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, మూసీ పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. వెంకట నరసింహారెడ్డి లు ఆవిష్కరించారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్ మూసి పునర్జీవన సంస్థ కార్యాలయంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్, కవి వరకాల యాదగిరి హైదరాబాద్ నగర సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు బోనాల పండగ విశిష్టతపై 'మూసీతరంగాలు సింహవాహిని శతకం' ను విడుదల చేశారు. ఆషాడ మాసంలో చారిత్రాత్మక గోల్కొండ కోటలో వెలిసిన శ్రీ జగదాంబిక ఆలయంలో ప్రారంభమైన బోనాలు బల్కంపేట రేణుక ఎల్లమ్మ కళ్యాణం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలు, చారిత్రాత్మక లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళిఆలయంలో నిర్వహిస్తున్న బోనాల పండుగ వేడుకల విశిష్టతతో నెలరోజుల పాటు కొనసాగే బోనాల సంబరాల వైభవాన్ని పుస్తకంలో అద్భుతంగా విశ్లేషించారని ఈ సందర్భంగా మూసి పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ వెంకట్ నర్సింహారెడ్డి అన్నారు. హైదరాబాదు నగరంలోని పలు మహంకాళి ఆలయాల్లో జరిగే బోనాల పండగ వేడుకలతో పాటు ఒకప్పుడు హైదరాబాదు నగర ప్రజల జీవనాడి ముచుకుందా నది ప్రవాహ వర్ణన లను సూత్రికరించటం విశేషమ న్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చేపట్టిన మూసీ నది సమూల ప్రక్షాళన ప్రాధాన్యతను పద్యాల రూపంలో ఆకట్టుకునే రీతిలో కవి జర్నలిస్ట్ వరకాల యాదగిరి సాహితీ వర్ణన పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటుంద న్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ తెలుగు పద్య సాహిత్యాన్ని 'మూసీ తరంగాలు– సింహవాహిని శతకం' ను వెలువరించడం ముదావహం అని వెంకట నరసింహారెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరి కలం నుంచి వార్తలు వ్యాసాలే కాక పద్య సాహిత్యం వెలువడటం విశేషమని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది అభివృద్ధి పనుల ప్రాధాన్యతను విశ్లేషించడంతోపాటు హైదరాబాదు నగర చారిత్రాత్మక సంప్రదాయ బోనాల వేడుకల వైభవాన్ని పుస్తకంలో అద్భుతంగా వర్ణించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా యాదగిరి తన అనుభవంతో హైదరాబాద్ నగర వారసత్వ సంస్కృతిపై రాసిన చారిత్రాత్మక అంశాలు నేటి తరానికి విజ్ఞాన దాయకంగా ఉంటాయని అన్నారు. సంప్రదాయ సాహిత్యం ను కోరుకునే తెలుగు పాఠకులను 'మూసి తరంగాలు –సింహ వాహినిశతకం' విశేషంగా ఆకర్షిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కవి వరకాల యాదగిరి మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాలుగా నిరంతరం మూసి నది ప్రవాహాన్ని పరిశీలించిన అనుభవం, చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలపై ఉన్న ఆసక్తి తో పుస్తకాన్ని వెలువరించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూసి పునర్జీవన సంస్థ డైరెక్టర్ విష్ణువర్ధన్ రావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత కవి యాదగిరికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# హిరోషిమా నాగసాకి దినోత్సవాన్ని పురస్కరించుకుని "యుద్ధాలు ఉపయోగకరంగా ఉన్నాయా లేదా?" అనే అంశంపై వ్యాస రచన పోటీ !



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 07 :**
ఎర్రంరాజు సింగమరాజు అధ్యక్షతన వుత్తూరి దుర్గా ప్రసాద్ కార్యక్రమ కో-చైర్మన్‌గా వ్యవహరించగా. యుద్ధం యొక్క వినాశకరమైన పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం మరియు శాంతి, సామరస్యం మరియు అహింస యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా సాగింది. కరీంనగర్ జిల్లా సోమారం గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ మరియు లో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు వ్యాసరచన పోటీలో చురుకుగా పాల్గొని శాంతియుత సహజీవనం మరియు ప్రపంచ ఐక్యత యొక్క ప్రాముఖ్యతపై ఆలోచనాత్మక అభిప్రాయాలను అందించారు. సభను ఉద్దేశించి అధ్యక్షుడు మ్యాదం శివకాంత్ పటేల్ మానవత్వం, కరుణ మరియు సేవా విలువలను నిలబెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు, శాంతియుత సమాజాన్ని నిర్మించడంలో యువ తరం కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ముక్కు శరత్ కృష్ణ మాట్లాడుతూ హిరోషిమా & నాగసాకి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు మరియు శాంతి మరియు సామాజిక బాధ్యతకు కట్టుబడి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి విద్యార్థులను ప్రేరేపించారు.వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బందిని కూడా అభినందించారు. పర్యావరణ సేవా కార్యక్రమాలలో భాగంగా, క్లబ్ పాఠశాల సిబ్బందికి "ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి" అనే సందేశంతో బట్ట సంచులు పంపిణీ చేసింది . మరియు పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించడానికి పాఠశాల ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది.కార్యక్రమంలో అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, బట్టు వినోద్, మెతుకు కృష్ణ చైతన్య, ముక్కా శరత్ కృష్ణ, ఐతా సూరజ్, ఎర్రంరాజు సింగమరాజు, వుత్తూరి దుర్గా ప్రసాద్, కోల అన్నారెడ్డి , క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో శాంతి, పర్యావరణ పరిరక్షణ, మరియు సమాజ సేవ అనే సందేశాన్ని బలోపేతం చేస్తూ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

# విధ్యా పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**మీడియా టుడే ఆగస్టు 07 సారంగాపూర్ :**



విద్యా పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ?పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు సంప్రదాయ పట్టువస్త్రాలు ధరించి, మట్టి కుండలను పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించి బోనాలను ఎత్తుకుని అమ్మవారి పాటలకు నృత్యాలు చేశారు. పోతురాజుల వేషధారణలో విద్యార్థులు చేసిన విన్యాసాలు, డప్పు చప్పుళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణలో కొలువుదీరిన అమ్మవారికి పసుపు, కుంకుమలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు?ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే.నవీన్ మాట్లాడుతూ "మన పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం. విద్యార్థులకు మన పండుగల ప్రాముఖ్యత మరియు విశిష్టత తెలియజేయడానికి ప్రతి ఏటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రమేష్, ప్రిన్సిపాల్ కే.నవీన్ కుమార్ శ్రీరాం శ్రీనివాస్ ,సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్, శ్రీలత, పల్లవి,సుమన్య,లావణ్య, సంధ్యారాణి,స్రవంతి,సులోచన, ాశమి ,దివ్య,సౌజన్య, పావని,ప్రేరణ,శరణ్య,లావణ్య,జ్యోతి. మరియు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, ఆగస్టు 8, 2026

## చింతల్ సంజీవయ్య నగర్‌లో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 7 చింతల్‌లోని సంజీవయ్య నగర్‌లో వెలసిన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను ఆలయ కమిటీ సభ్యులుశాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యుడు విజయ్ గుప్తా , గడ్డం రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు స్వాతి రాజేందర్ రెడ్డి, యాదగిరి, పెంటయ్య ముదిరాజ్, సూరా రవీందర్ గౌడ్, విజయేందర్ గుప్తా, ఉమామహేశ్వర్, కృష్ణమ నాయుడు, ఉమేష్, జానయ్య కృష్ణ కుమార్, సిహెచ్ శ్రీనివాస్ గుప్త, కిరణ్ యాదవ్, నాంపల్లి విజయ్, రాజు గుప్తా, రాజమౌళి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్.**



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 07, 2026**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పంద్రాగస్టు వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలన్నారు. వేదికను అందంగా ముస్తాబు చేయాలన్నారు. దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. టెంట్, షామియానా, తాగు నీరు ఏర్పాటు చేయాలని చెప్పారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. అంబులెన్సు అందుబాటులో ఉంచడంతో పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో, ప్రణాళిక ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనతోనే జీవితంలో విజయం సాధ్యం

**విద్యార్థులకు చైర్మన్ రాధాకిషన్ రెడ్డి పిలుపు**

**. కేఆర్కే రెడ్డి విద్యా సంస్థల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే, ఫేర్‌వెల్ వేడుకలు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే(ఆగస్టు,7):**

విద్యార్థి జీవితంలో లక్ష్యసాధన, క్రమశిక్షణే విజయానికి పునాదులని కేఆర్కే రెడ్డి విద్యా సంస్థల చైర్మన్ కే. రాధాకిషన్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి, కీసరలోని కేఆర్కే రెడ్డి విద్యా సంస్థల్లో డి.ఎడ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ శుక్రవారం ఫ్రెషర్స్ డే, ఫేర్‌వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కే. రాధాకిషన్ రెడ్డి మాట్లాడుతూ,... విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథులు ఇన్‌స్టిట్యూషన్స్ ట్రెజరర్ జి. శ్రీను, డైరెక్టర్ కే. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ,... విద్యార్థి దశ వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణగా ముందుకు సాగితే విజయం సాధించడం సులభమని, విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. అధ్యాపకులు పాల్ సాంబారెడ్డి, జ్యోతి, దీపిక, అనూరాధ, ఎల్లేశ్వర్ రావు తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతులమీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పంట మార్పిడి విధానాలతో రైతులకు నష్టం ఉండదు -- అందుబాటులోని నీటిని శాస్త్రీయంగా వినియోగించుకోవాలి**

**వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి - రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు**



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 07, 2026**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయ రంగం, నీటి వినియోగం తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని, ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాల అమలు ద్వారా రైతులు నష్టాలను నివారించడంతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు పంటల వైవిధ్యంపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టిన పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, సాగు ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం అందించేందుకు గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా వర్షపాతం, పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సమావేశం అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు నీటి వినియోగం, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్ఓ రాథోడ్ రమేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేట బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 07: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకరికంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ పాల్గొని వీరు ఇరువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి,అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం సహకారంతోటే మౌలిక వసతులు అనేది జరుగుతున్నది,రాష్ట్ర ప్రభుత్వ నిధులు అనేది గ్రామపంచాయతీలకు ఇప్పటివరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు చర్యగా వర్ణిస్తూ మాట్లాడారు,అనంతరం కార్యవర్గ సమావేశంలో క్రింది తీర్మానాలు ఆమోదించడం జరిగింది, రామన్నపేట నియోజకవర్గం తిరిగి పునరుద్ధరించవలసిందిగా తీర్మానించడం జరిగింది. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్మాణం చేపట్టాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ధర్మారెడ్డి పెల్లి,పిలాయి పెల్లి,కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. మండలంలో ఉన్న 24 గ్రామాలలో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీలని వెంటనే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ డిమాండ్ చేయడం జరిగింది. పట్టణ కేంద్రంలో సుభాష్ సెంటర్ నుండి నీర్నముల రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేసి ప్రజా రవాణా ని సులభతరం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు పోయే రోడ్లని మరమ్మత్తులు చేసి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య,ఎళ్ల సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు



దోగుపర్తి సుభాష్,షానగుండ భిక్షమాచారి, జెల్ల లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి,మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ,బెజ్జంకి శివకుమార్,ఉపసర్పంచ్లు నల్ల మధుసూదన్ రెడ్డి, మూడుదొడ్ల అనూష రమేష్,మిర్యాల రాజ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్,బట్టే రమేష్, గజ్జల రాము,కార్యదర్శులు బాత్క నరేష్, లింగస్వామి,వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యను అందించడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం

**-విద్యాశాఖ ఆర్జేడీ సోమిరెడ్డి**



**మహబూబ్‌నగర్. మీడియా టుడే, (ఆగస్టు07):-**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ విద్యాశాఖ ఆర్జేడీ సోమిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక మోడల్ బేసిక్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న హెచ్ఎంలను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్లను పూర్తిగా నివారించి, బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించేలా అడ్మిషన్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యను పెంచుతూనే, విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు .పిల్లలకు ఆనందకరమైన వాతావరణంలో బోధన అందించినప్పుడే వారు ఉత్తమ ఫలితాలు సాధించి అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని ఆర్జేడీ పేర్కొన్నారు. అదేవిధంగాఎన్నో సంక్షేమ పథకాలను అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చడానికి ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తూన్నారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయంఓ దుంకుడు శ్రీనివాస్,కోర్సు డైరెక్టర్ యం ఏ భాసిత్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రక్షకుడే భక్షకుడయ్యాడా?.. మహిళ ఫిర్యాదుతో పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై కేసు నమోదు

**న్యాయం చేస్తానని నమ్మించి లైంగిక దాడి చేశాడంటూ ఆరోపణలు - బలవంతపు గర్భస్రావం, బెదిరింపులు, దాడి, నగదు వసూలు చేసినట్లు ఫిర్యాదు**

**పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

**అమీన్పూర్, ఆగస్టు 7 (మీడియా టుడే):** అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జయలక్ష్మి నగర్‌కు చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ పోలీసు ఇన్‌స్పెక్టర్‌పై అత్యాచారం, బలవంతపు గర్భస్రావం, బెదిరింపులు, దాడి తదితర ఆరోపణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఆగస్టు 6వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో కుటుంబ తగాదా విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ ఇన్‌స్పెక్టర్ తనకు న్యాయం చేస్తానని నమ్మబలికి, తన సమ్మతి లేకుండా లైంగికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఫలితంగా తాను గర్భం దాల్చగా, ం బలవంతంగా గర్భస్రావం చేయించాడని, అలాగే తాను పిలిచినప్పుడల్లా రావాలని బెదిరించేవాడని, ఎదిరిస్తే దాడి చేసి గాయపరిచాడని, తన వద్ద నుంచి నగదు కూడా తీసుకున్నాడని మహిళ ఆరోపించిందిఈ ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 64, 68, 74, 75, 77, 78, 89, 115, 308, 351తో పాటు సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్లు 66, 67 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించి, దర్యాప్తులో లభించే సాక్ష్యాధారాల ఆధారంగా చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 7 :** ఆర్మూర్ పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ వద్దగల పట్టు చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు బోచ్కర్ గంగా మోహన్ చక్రు, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఖాందేష్ శ్రీనివాస్ క్షత్రియ ప్రాంతీయ సమాజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, వైద్య సంజయ్ ప్రాంతీయ సమాజ్ కార్యదర్శి మరియు ఆర్మూర్ సమాజ్ కోశాధికారి ముఖ్య అతిథులుగా విచ్చేయగా చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పదిమంది చేనేత కార్మికుల్ని, పట్టు చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్లను, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు బొచ్కర్ పాన్ శ్రీనివాస్, ఖాందేష్ ప్రశాంత్, ధోండి ఈశ్వర్, బారడ్ రమేష్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంగా మోహన్ చక్రు మరియు ఖాందేష్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టు చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థలో ఉన్నందున ప్రభుత్వ సహకారంతో నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ ఐడెంటి కార్డులు ఇప్పించి ప్రభుత్వ చేనేత పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు చేనేత సహకార సంఘం కార్యదర్శి బొచ్కర్ వందన లక్ష్మీనారాయణ, కోశాధికారి బదాం రాజ్ కుమార్, డైరెక్టర్లు పడాల్ నరేందర్, పడాల్ గణేష్, బచ్చేవాల్ రెడ్డి శ్రీనివాస్, పోహార్ శైలేష్ , ఖాందేష్ సత్యనారాయణ,



మాజీ చైర్మన్ పోహార్ మోహన్, మాజీ డైరెక్టర్లు కర్తన్ గణేష్యామ్, పోహార్ రాజ్ కరణ్, దమాంకర్ దశరథ్, మాజీ కౌన్సిలర్ జనార్దన్ రాజు, సాత్పుతే శ్రీనివాస్, పోహార్ విఠోబా శేఖర్, సంతని విజయ్, కర్తన్ నవీన్ చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - - వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.
- వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును మరింత విస్తరించవద్దు.
- ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.
- గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు... ప్రస్తుతం 16 లక్షలకు పైగా కొత్త కార్డుల మంజూరు.
- మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి.
- వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**ములుగు కలెక్టరేట్ ఆగష్టు07(మీడియా టుడే)**
రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు , డిఎఫ్ఓ వికాస్ మీనా తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితి భవిష్యత్తులో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతుకు స్పష్టమైన సందేశం చేరేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సాగునీటి విడుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, మరో 15 రోజుల పాటు అన్ని ప్రధాన ప్రాజెక్టుల నీటి మట్టాలను సమీక్షించిన అనంతరం పరిస్థితులకు అనుగుణంగా సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లోకి వస్తున్న నీటి ప్రవాహాలను బట్టి అందుబాటులో ఉన్న ప్రతి జల వనరులను నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని చెప్పారు. రాష్ట్రంలోని 1.05 కోట్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పంటల వైవిధ్యీకరణ కార్యాచరణ ప్రణాళికను యథా విధిగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 99,81,167 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 15 తర్వాత వర్షపాతం మరింత తగ్గే అవకాశమున్నందున ప్రతి జిల్లాలో సాగునీటి సలహా సమావేశాలు నిర్వహించి నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్తులో విద్యుత్ సరఫరా పైనా ప్రభావం ఉండే అవకాశమున్నందున నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వరి సాగును మరింత పెంచవద్దని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, అది మరింత పెరగకుండా



ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. కంది, పెసర, మినుములు తదితర పప్పుధాన్యాల విత్తనాలను సమృద్ధిగా నిల్వ ఉంచామని, ఇప్పటికే రైతులకు పంపిణీ ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, నిపుణుల అంచనాల ప్రకారం వచ్చే నెల నుంచి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశమున్నందున కంటింజెన్సీ ప్రణాళికలు, పంటల వైవిధ్యీకరణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి సాగులో కనీసం 50 శాతం విస్తీర్ణాన్ని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, కంది, అలసందలు, పొద్దుతిరుగుడు, చిరుధాన్యాలు తదితర పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం అధికారులకు ఉంటుందని పేర్కొన్నారు. వనమహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీబీజీఆర్ఏఎంజీ కార్యక్రమంలో భాగంగా ఈ కాలంలో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలను నిర్మించాలని ఆదేశించారు. ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, కొత్త చేయూత పెన్షన్ల అర్హుల జాబితాను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిద్ధం చేసి వచ్చే నెల నుంచి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 5 మండలాల్లో సాధారణ వర్షపాతం, 3 మండలాల్లో అధిక వర్షపాతం, 2 మండలాల్లో అత్యల్పంగా నమోదైందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 87431ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని, రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి , సంపత్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు- డ్రైడే ఫ్రైడే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

## దుబ్బాక గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు -- డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం నిర్వహణ



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 07: రామన్నపేట,ప్రతినిధి**
దుబ్బాక గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైడే -- ఫ్రైడే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని, ప్రతి తల్లి తన బిడ్డకు మొదటి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. అనంతరం సర్పంచ్ గట్టు నరసింహ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని పలు వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి, దోమల వ్యాప్తిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుండాల రమేష్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఆరోగ్య సూపర్వైజర్ గోపాల్, అంగన్వాడీ సిబ్బంది గట్టు సరళ, ఏఎన్ఎం గౌఫియా, ఆశా కార్యకర్తలు లక్ష్మి, లత, వినోద, మంగమ్మ, రజిత, గణేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, తల్లులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు7:**
కుంభం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కుంభం కీర్తి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, భువనగిరి పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ జాలిగాం విఘ్నేష్ ఆధ్వర్యంలో దివ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో నీలాద్రి హాస్పిటల్, అభినవ్ కంటి దవాఖాన వైద్య బృందాలు ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు అందించడంతో పాటు రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే పరిశీలించి వైద్యులను, నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం గొప్ప సేవ అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రక్తదాతలను అభినందించి, రక్తదానం మహాదానం ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుంది అని పేర్కొన్నారు. యువత అధిక సంఖ్యలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీరేఖ బాబురావు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్



సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నీలాద్రి హాస్పిటల్, అభినవ్ కంటి దవాఖాన వైద్య బృందాలు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# TSCPSEU పిట్లం మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మీడియా టుడే**
**కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 7**
పిట్లం బాయ్స్ హైస్కూల్‌లో ఖాజూరాజుఖ పిట్లం మండల సర్వసభ్య సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌సింగ్, మండల కోశాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖాజూరాజుఖ పిట్లం మండల నూతన అధ్యక్షుడిగా సామల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా ా. శ్రీనివాస్, కోశాధికారిగా ్రా. దేవి సింగ్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ా. రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్‌గా హనుమప్ప, సెక్రటరీగా సంగమేశ్వర్, అలాగే వీణ కాజా, జనార్ధన్లను కార్యవర్గ సభ్యులుగా, టెక్నికల్ సపోర్టర్‌గా గంగాధర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆగస్టు 23న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్, నాగభూషణం, హనుమప్ప, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్,(ఆగస్టు07) మీడియా టుడే ప్రతినిధి:-**
చేనేత రంగ అభివృద్ధికి, నేత కార్మికులకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చేనేత వస్త్రం వెనుక చేనేత కార్మికుల శ్రమ, నైపుణ్యం, అంకితభావం దాగి ఉంటాయని, చేతితో నేసిన ప్రతి వస్త్రానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని కలెక్టర్ అన్నారు. యంత్రాలతో తయారయ్యే వస్త్రాలతో పోలిస్తే చేనేత ఉత్పత్తులకు కళాత్మకత, నాణ్యత, సంప్రదాయం ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గద్వాల్, నారాయణపేట చేనేత ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా చేనేత కార్మికులకు గరిష్ట ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహబూబ్‌నగర్ శిల్పారామంలో స్థానిక చేనేత ఉత్పత్తుల విక్రయానికి స్టాల్ ల కేటాయింపుప్రాధాన్యం కల్పించనున్నట్లు, ఆసక్తి ఉన్న చేనేత కార్మికులు హ్యాండ్లూమ్ అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యక్రమాల్లో చేనేత ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాల కోసం ఉచితంగా స్టాళ్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. జిల్లాకు వచ్చే విశిష్ట అతిథులకు అందించే బహుమతులు, శాలువాలు స్థానిక చేనేత కార్మికుల నుంచే కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా చేనేత కార్మికుల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేసే విధానాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. చేనేత కార్మికుల సమస్యలు, సూచనలు తెలుసుకునేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు అవసరమైతే గ్రామాల్లో పర్యటించి వారితో ప్రత్యక్షంగా మాట్లాడతామని కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని మాట్లాడుతూ చేనేత వస్త్రాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రతి చేనేత వస్త్రం వెనుక కార్మికుల అపారమైన శ్రమ, నైపుణ్యం దాగి ఉంటుందని ఆమె అన్నారు. చేనేత కార్మికులు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ నాణ్యమైన వస్త్రాలను తయారు చేస్తున్నారని, వారిని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించడం ద్వారా కార్మికుల జీవనోపాధికి తోడ్పడటంతో పాటు మన వారసత్వాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాల వినియోగాన్ని అలవాటు చేసుకుని చేనేత రంగ అభివృద్ధికి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ అందించారు. అలాగే జిల్లా నుండి గుర్తించిన ఉత్తమ చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సందర్శించి, చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీరాలు, ఇతర వస్త్రాల తయారుకు ఎంత ఖర్చు అవుతుంది, వాటిని ఎంత ధరకు అమ్ముతున్నారు అనే విషయాలను వారికి అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులు తయారు చేసిన నారాయణపేట, గద్వాల కాటన్ చీరలను జిల్లా కలెక్టర్ చూసి చాలా బాగున్నాయని అన్నారు. అనంతరం ఆమె కొన్ని చీరలను కొనుగోలు చేశారు. అలాగే జిల్లా అధికారులు, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలను కొనాలని, చేనేత కార్మికులకు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి. ఆర్.ఓ ఎ. నిర్మలా, జిల్లా హ్యాండ్లూమ్ అభివృద్ధి అధికారి రాజేష్ , చేనేత సంఘాల నాయకులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు. తొలుత జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం గేట్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ

# ఆషాడమాసం సందర్భంగా శాకంబరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 7):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయంలో శుక్రవారం ఆషాడమాసం సందర్భంగా శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు పట్టణంలోని భక్తులు, పుర ప్రముఖులు, మహిళలు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షాలు భక్తులపై ఎల్లప్పుడు ఉంటాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకల శ్రీధర్, కేతపల్లి వెంకటేష్, ఆలయ ప్రధానార్చకులు ఉదయ భాస్కర్ శాస్త్రి, తదితరులు ఉన్నారు.

# చేనేత వస్త్రాలను ఆదరించాలి



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 7**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పిట్లం ఆర్య సమాజ్ భవనంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ కుమ్మరి శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు సహకరించాలని కోరారు. చేనేత సంఘం చైర్మన్ వేణుగోపాల్ సంఘం సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని శేఖర్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు "చేనేత వస్త్రాల ప్రాముఖ్యత--చేనేత రంగం అభివృద్ధిలో ప్రభుత్వం పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులు: జెడ్పీహెచ్ఎస్ బాలికల పిట్లం విద్యార్థిని సెఫియా టి. జెఫిన్ ప్రథమ, జెడ్పీహెచ్ఎస్(బి) పిట్లం విద్యార్థిని పి. నిక్షిత ద్వితీయ, డి. నిఖిత తృతీయ బహుమతులు సాధించారు. మరో ఏడుగురు విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శపదం రెడ్డి, ఉపసర్పంచ్ అవేజ్, చేనేత సంఘం సభ్యులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మహాధర్నా విజయవంతం చేయాలి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 7:**
సమస్యల సాధనకు సెప్టెంబర్ 1న తలపెట్టిన మహా ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు పిలుపు నిచ్చారు. రాయికల్ పట్టణంతో పాటు అల్లిపూర్, ఉప్పుమడుగు, అయోధ్య, ఇటిక్యాల, కొత్తపేట, మూటపెల్లితో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం సభ్యత్వం నిర్వహించారు. ఆయా పాఠశాల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వెంటనే అమలు చేయాలని...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టోలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయులందరికి సైతం పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శి అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, బొమ్మకంటి రవి కుమార్, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, లక్కడి రాజరెడ్డి, తాటిపల్లి వేణు గోపాల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,, ఊసకోల రాము, బాపురావు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత భారతీయ సంస్కృతికి ప్రతీక



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 7:**
చేనేత పరిశ్రమ భారతీయ సంస్కృతికి ప్రతీక అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఆవరణలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని....చేనేత కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించడం ద్వారా నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, తాటిపాముల విశ్వనాథం, సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 7:**
రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ, పులి వేషధారణలో, పోతరాజులుగా, బాలికలు అమ్మవారి అలంకరణలో బోనాలు ఎత్తుకుని పట్టణంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్లలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.అనంతరం స్థానిక అమ్మవారి దేవాలయానికి చేరుకుని విద్యార్థులు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు, డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 127 మందికి ఉచిత కంటి పరీక్షలు

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 7:**



రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 127 మందికి కంటి పరీక్షలు చేయగా 54మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యులతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, చార్టర్ ప్రెసిడెంట్ మోర హన్మండ్లు, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, టెక్నీషియన్ ప్రభాకర్, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, కొమ్ముల ఆదిరెడ్డి, దాసరి గంగాధర్, కట్ల నర్సయ్య, కుర్మ సుదర్శన్ రెడ్డి, నిమ్మల వెంకట్ రెడ్డి, గంట్యాల ప్రవీణ్, మండలోజు శ్రీనివాస్, ఏలిగేటి అనిల్, వాసం రాజేందర్, పులి రమేష్, అశోక్, సత్యనారాయణ, వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల పరిశీలన

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 7:**



రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో శుక్రవారం పంట పొలాలను పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు డా. కే.స్వాతి, డా. వై. స్వాతి సందర్శించారు. మొక్కజొన్న కత్తెర పురుగుకి, చిక్కుడులో కాయతొలుచు పురుగుల నివారణకు ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా ల చొప్పున, పసుపులో మర్రి ఆకుతెగులకి ప్రొపికోనజోలు 1 మీ. లి చొప్పున, ఆయిల్ పాము తోటలలో గెలలు కుళ్లడం నివారణకు మంకోజెబ్ ౦ కార్బెండాజెమ్ 2.5గ్రా ల చొప్పున లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజు, లక్ష్మినారాయణ , ఆదిరెడ్డి, శేఖర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

## -ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి -ఆచార్య సతీష్ కుమార్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 07 :**
స్థానిక కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఎస్సి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసీ దినోత్సవ" వేడుకలు శుక్రవారం రోజున ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగాయి. సెల్ డైరెక్టర్, ఆర్ట్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పద్మావతి అధ్యక్షతన అమరవీరులు, గిరిజన పోరాట యోధులు కొమురం భీమ్, రాంజీ గోండ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, భాషలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపల్లి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో, సాంప్రదాయ విజ్ఞానాన్ని కాపాడటంలో ఆదివాసీల పాత్ర అమూల్యమైనదని, గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధనలు,నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక వికాసం సాధ్యమవుతుందని అన్నారు.శాతవాహన విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ వెనుకబడిన, గిరిజన విద్యార్థుల సంక్షేమం మరియు అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.విశిష్ట అతిథిగా డాక్టర్ డి. హరికాంత్ వైస్ ఛాన్సలర్ ఓఎస్డీ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో గిరిజన విద్యార్థుల పురోగతికి, వారి ఆచారాలు సంస్కృతిని కాపాడి వారికి రాజ్యాంగబద్ధమైన అవకాశాలు కల్పించడానికి పరిపాలనాపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రత్యేక అతిథులు డాక్టర్ ఎన్. వి. శ్రీరంగ ప్రసాద్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిరిజన యువతలో వ్యాపార, ఆర్థిక స్వయం సమృద్ధి సాదించాలన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ మాట్లాడుతూ ఆదివాసీల జీవనశైలిలోని పర్యావరణ అనుకూల విధానాలను మనము తెలుసుకొని వాటిని గౌరవించాలని అన్నారు.అసిఫాబాద్ సిర్పూర్ డివిజన్లోని కొలం తెగ కళాకారుల గుస్సాడీ బృందం విశ్వవిద్యాలయానికి విచ్చేసి తమ సాంప్రదాయ నృత్యంతో విద్యార్థులకు వారి ఆచార వైభవాలను గురించి తెలియజేయడం ఈ కార్యక్రమంలో కోసమెరుపు. విశ్వవిద్యాలయాలలోని వివిధ విభాగాలలోని ఆదివాసి వివిధ తెగలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తమంతము పరిచయం చేసుకొని తమ తెగ యొక్క ఆచారాలు వాటి వ్యవహారాలు వాటి సంస్కృతి సాంప్రదాయాల గురించి అందరు విద్యార్థులకు సభాముఖంగా వివరించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా. సరసిజ, డా. మునావర్, డా. శ్రీవాణి, డా. యశ్వంత్ అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ఆదివాసి అన్ని తెగల విద్యార్థులు కలసి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా నారాయణపురం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ఉత్సవాలు

## తల్లిపాలే పిల్లలకి బలం

**చిలుకూరు :-ఆగస్టు 7 (మీడియా టుడే )**
చిలుకూరు మండలం, నారాయణపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జయమ్మ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ తల్లిపాల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని, ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతాయని చెప్పారు. తల్లిపాలుబిడ్డ యొక్క శారీరక, మానసిక, సాంఘిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అంతేకాకుండా తల్లి మరియు బిడ్డ మధ్య అనుబంధం పెంపొందడానికి కూడా తల్లిపాలు ఎంతో ముఖ్యమని తెలిపారు.6 నెలల వరకు తప్పనిసరిప్రతి తల్లి కూడా పుట్టిన దగ్గర నుండి 6 నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని సర్పంచ్ జయమ్మ సూచించారు. బయటి పాలు, ఫార్ములా ఫుడ్ వల్ల బిడ్డ ఆరోగ్యం దెబ్బతింటుందని, తల్లిపాల వల్లనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుతాడని అన్నారు.గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఉత్సవాల్లో భాగంగా అంగన్వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లులకు తల్లిపాలు ఇచ్చే సరైన పద్ధతులు, పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీలు, బాలింతలకు పండ్లు, పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అంగన్వాడీ టీచర్లు, సహాయకురాలను సర్పంచ్ జయమ్మ అభినందించారు. ఈ



కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వైద్య సిబ్బంది శ్రీనివాస్, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 95-95-99 లక్ష్యాల సాధనతోనే హెచ్ఐవీ నియంత్రణ

## 'సక్షమ్' నుంచి 'సురక్షిత్' కేటగిరీకి జిల్లా చేరాలి: ఇంచార్జి కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**. ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంపై జిల్లా స్థాయి సమీక్ష**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే**
**(ఆగస్టు 07):**
హెచ్ఐవీ నియంత్రణలో 95-95-99 లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ పిలుపునిచ్చారు. ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం అమలుపై శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్స సేవల పురోగతిని సమీక్షించిన ఆయన, హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ వ్యాధి స్థితిపై అవగాహన కల్పించడం, నిర్ధారణ పొందిన వారిలో 95 శాతం మందికి యాంటీరెట్రోవైరల్ చికిత్స (ఏఆర్టీ) అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 99 శాతం మందిలో వైరల్ సప్రెషన్ సాధించడం అత్యంత కీలకమని తెలిపారు. హెచ్ఐవీ పరీక్షల సేవలను మరింత విస్తరించి, కేసులను ప్రారంభ దశలోనే గుర్తించడం, నిర్ధారణ పొందిన వారిని సకాలంలో ఏఆర్టీ కేంద్రాలకు అనుసంధానం చేయడం, వైరల్ లోడ్ పరీక్షలు, ఫాలోఅప్ సేవలను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సమగ్ర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాను 'సక్షమ్' కేటగిరీ నుంచి 'సురక్షిత్' కేటగిరీకి తీసుకురావడానికి ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం, ఐసీటీసీలు, ఏఆర్టీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ మాట్లాడుతూ,... 95-95-99 లక్ష్యాలను నిర్ణీత గడువులో సాధించి జిల్లాను 'సురక్షిత్' కేటగిరీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారి (ఎయిడ్స్, కుష్ఠు) డా. వై. శ్రీదేవి, డిషా ప్రోగ్రామ్ మేనేజర్ ఎం. సంజీవ్, కె. గణేష్ (డీఎండీఓ), ఐసీటీసీ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోగుల సేవల్లో నిర్లక్ష్యం వద్దు..

## డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ హెచ్చరిక - కూకట్‌పల్లి యూపీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ.. లోపాలు వెంటనే సరిదిద్దాలని ఆదేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే**
**(ఆగస్టు 7):**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ స్పష్టం చేశారు. కూకట్‌పల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశుభ్రత, నిర్వహణలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం కూకట్‌పల్లి యూపీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డా. కె. ఆనంద్, కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.పరిశుభ్రత, నిర్వహణ సంతృప్తికరంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత వైద్యాధికారి, సిబ్బందికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది విధి సమయాలను తప్పనిసరిగా పాటించాలని, యూపీహెచ్‌సీ ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే యూపీహెచ్‌సీ పేరు బోర్డును వెంటనే ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కేంద్రాన్ని నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన ఆయన వాటిని ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ఫార్మసీలో అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలను తనిఖీ చేసి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103